ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
మహబూబాబాద్
సోమవారం 22 ఏప్రిల్ 2024




షెడ్డులో మరమ్మతులు నిర్వహిస్తున్న సిబ్బంది


డోర్నకల్ రైల్వే జంక్షన్‌లో ఏర్పాటు చేసిన సిక్ వ్యాగన్ షెడ్డు

రైల్వే సిక్ వ్యాగన్‌షెడ్ విస్తరణ

ప్రణాళికలను రూపొందిస్తున్న అధికారులు

- మరమ్మతులకు నిలయంగా మారనున్న డోర్నకల్ జంక్షన్
- రాష్ట్రంలోనే నాలుగోవది

డోర్నకల్, ఏప్రిల్ 21 : దక్షిణ మధ్య రైల్వేలో డోర్నకల్ జంక్షన్ ప్రముఖంగా భాసిల్లుతోంది. దినదినం అభివృద్ధి చెందుతోంది. స్టేషన్‌లో నాలుగు ప్లాట్‌ఫారాలు, పది రైళ్ల యార్డులు, విశాలమైన స్థలాలు ఉండడంతో సిక్ వ్యాగన్ షెడ్డు ఏర్పాటుకు అధికారులు 2017లో నిర్ణయం తీసుకున్నారు. డోర్నకల్ మీదుగా ఇల్లందు, భద్రాచలంరోడ్, మణుగూరు, సత్తుపల్లి వరకు ప్రస్తుత రైల్వే మార్గం ఉంది. గోదావరి నది పరివాహక ప్రాంతంలో అపారమైన బొగ్గుతో పాటు ఖనిజ నిక్షేపాలు ఉండడంతో వాటిని తరలించడానికి ఇల్లందు, భద్రాచలంరోడ్, మణుగూరు, సత్తుపల్లి వరకు రైల్వేలైన్ నిర్మించారు.


వ్యాగన్‌ల కొరత..

డోర్నకల్‌లో రైల్వేస్థలాలు పెద్ద విస్తీర్ణంలో ఉండడంతో అధికారులు రైల్వే వ్యాగన్‌ల మరమ్మతు కేంద్రాన్ని (సిక్‌వ్యాగన్ షెడ్డు) మరింత విస్తరించడానికి సంబంధిత అధికారులు నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్రంలో సనత్‌నగర్, బెల్లంపల్లి, రామగుండంలో మాత్రమే వ్యాగన్ మరమ్మతుల కేంద్రాలు ఉన్నాయి. రవాణా పరంగా దేశంలో రోడ్డు రవాణా సంస్థ తర్వాత రెండోస్థానాన్ని రైల్వే ఆక్రమించింది. దేశ జనాభా ఏటా పెరిగిపోతోండటంతో పారిశ్రామిక, వ్యవసాయ రంగంపై రోజురోజుకు అధిక భారం పడుతోంది. దేశీయ అవసరాల కోసం ఉత్పత్తి అయ్యే వస్తువులు, దేశానికి అవసరమగు విదేశాల నుంచి దిగుమతి చేసుకునే వస్తువులు కూడా అధిక పరిమాణంలో ఉండడంతో సకాలంలో వేగంగా వస్తువుల రవాణాకు రైల్వేను ఆశ్రయిస్తున్నారు. దీంతో రైల్వేకు అవసరమైన వ్యాగన్‌ల కొరత వేధిస్తోంది. విపరీతమైన రవాణా డిమాండ్ ఉండటంతో వస్తువులు చేరవేసే వ్యాగన్‌లు తరుచూ మరమ్మతులకు గురవుతుంటాయి.

మరమ్మతుల్లో ప్రధానంగా బ్రేక్‌బ్లాక్స్, ఈఎంప్యాడ్స్, హెడ్‌స్టార్‌లు, స్ప్రింగ్‌లు, వ్యాగన్ డోర్‌ల మార్పు, ఎయిర్‌బ్రేక్‌లకు సంబంధించిన వాలులు రిపేర్‌కు వస్తుంటాయి. అలాగే గ్రానైట్, బొగ్గు, ఇతర భార లోహ ఖనిజాలు, అధిక బరువుగల వస్తువులు వ్యాగన్‌లలో తరలించే సమయంలో వ్యాగన్‌లు దెబ్బతింటుంటాయి. దీంతో ఆయాభాగాల మరమ్మతులు చేయాల్సిన పరిస్థితి నెలకొంటోంది. వీటిని క్యారెజ్ అండ్ వ్యాగన్ (సీఅండ్‌డబ్ల్యూ) సిబ్బంది సకాలంలో గుర్తించి, ఆ వ్యాగన్‌లను సిక్ వ్యాగన్‌షెడ్‌లకు తరలిస్తారు. వీటి మరమ్మతులు చేసిన అనంతరం వ్యాగన్ నెంబర్‌లను కంప్యూటరీకరించి రికార్డుల్లో నమో దు చేస్తారు. మరమ్మతులు పూర్తయిన అనంతరం వాటిని తిరిగి రైల్వేలలో కొనసాగిస్తారు.

తయారీ సమయంలోనే మరమ్మతులు గుర్తించే..

వ్యాగన్ తయారీ అయిన తర్వాత ఫిట్‌నెస్‌కు సంబంధించిన తేదీ వేసిన అనంతరం సకాలంలో వాటిని మరమ్మతు చేయడానికి గాను నెంబర్లు వేస్తారు. వీటిని ఆ తేదీలోగానే మరమ్మతులు చేసి, తిరిగి పునర్ వినియోగానికి నిర్ణయం తీసుకుంటారు. డోర్నకల్‌లో రూ.20 కోట్ల వ్యయంతో వంద మీటర్ల పొడవున సిక్ వ్యాగన్‌షెడ్డును నిర్మించారు. సుమారు 60 మంది సిబ్బంది అక్కడ ప్రతీరోజు షిఫ్టుల వారీగా విధులు నిర్వహిస్తుంటారు. రోజూ 20కి పైగా వ్యాగన్‌లు సిక్ వ్యాగన్‌షెడ్డుకు వస్తుంటాయి. రాబోయే రోజుల్లో వ్యాగన్ మరమ్మతుల కేంద్రానికి ఇంకా రద్దీ పెరిగే సూచనలు ఉన్నాయి. అందుకుగాను షెడ్డును విస్తరించడానికి అధికారులు ఈ ఏడాది నిధులను కేటాయించారు. మరో 70 మీటర్ల మేర షెడ్డును విస్తరించడానికి అధికారులు ప్రణాళికలు సిద్ధం చేశారు. 60 టన్నులకు పైగా బరువులను అవలీలగా పైకెత్తే హైడ్రాలిక్ జాకీలను షెడ్డులో త్వరలో ప్రవేశపెట్టనున్నట్లు తెలిసింది. ప్రస్తుతం తక్కువ బరువులను ఎత్తగలిగే హైడ్రాలిక్ జాకీలతోనే సిబ్బంది పనులను నిర్వహిస్తున్నారు. శక్తివంతమైన హైడ్రాలిక్ జాకీలను ఏర్పాటు చేసిన అనంతరం పూర్తిస్థాయిలో సిక్ వ్యాగన్‌షెడ్డులో కార్యకలాపాలు వేగం అందుకుంటాయని రైల్వే అధికారులు చెబుతున్నారు.



కడియం శ్రీహరిని కొనే దమ్ము ఎవరికీ లేదు!

- ఏ రకమైన అవినీతి మరక లేదు.. భూకబ్జాలు, కాంట్రాక్టులు లేవు
- కేసీఆర్‌కు భక్తి ఎక్కువ.. కావ్యకు పార్టీ ఫండ్ ఇచ్చినట్లు ప్రమాణం చేస్తారా..?
- నా వ్యక్తిత్వాన్ని డ్యామేజ్ చేసేందుకు తప్పుడు ప్రచారం
- నా రాజకీయ జీవితం తెరిచిన పుస్తకం
- కడియం కావ్యది షెడ్యూల్ కులం.. హిందూ మహిళే..
- బీఆర్‌ఎస్‌కే కాదు ఎవరికీ ఎప్పుడూ ద్రోహం చేయలేదు.. చేయను కూడా..
- వరంగల్ లోక్‌సభ పరిధిలో కాంగ్రెస్ బలంగా ఉంది.. కావ్య గెలుపు పక్కా
- ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూలో మాజీ ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి

వివరాలు : 7 లో..

"కడియం శ్రీహరి ఎన్నడు కూడా డబ్బులకు అమ్ముడు పోయే వ్యక్తి కాదు. 40 ఏళ్ల రాజకీయ జీవితంలో ఏ ఒక్క అవినీతి మరకలేదు.. భూ కబ్జాలకు పాల్పడలేదు.. దందాలు చేయలేదు.. నా వ్యక్తిత్వాన్ని డ్యామేజ్ చేసేందుకు ఇలాంటి ప్రచారం చేస్తున్నారు. నా రాజకీయ జీవితం తెరిచిన పుస్తకం" అని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. బీఆర్‌ఎస్‌కు ఎవరూ లేకపోవటం వల్లే కావ్యకు టికెట్ ఇచ్చారని, పార్టీ ఫండ్ తీసుకున్నట్లు నిరూపిస్తే రాజీనామాకు సిద్ధమని అన్నారు. కావ్య కులాన్ని, మతాన్ని వివాదం చేయడం తదితర అంశాలను 'ఆంధ్రజ్యోతి'కి ఇచ్చిన ఇంటర్వ్యూలో కడియం ప్రస్తావించారు.

- ఆంధ్రజ్యోతి ప్రతినిధి, వరంగల్

హామీల అమలులో కాంగ్రెస్ విఫలం

- బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షురాలు కవిత


సమావేశంలో మాట్లాడుతున్న కవిత

కేసముద్రం, ఏప్రిల్ 21 : వందరోజుల పాలనలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని బీఆర్‌ఎస్ జిల్లాఅధ్యక్షురాలు, ఎంపీ మాలోత్ కవిత ఆరోపించారు. కేసముద్రం పార్టీ కార్యాలయంలో ఆదివారం పార్లమెంటు ఎన్నికల సన్నాహక సమావేశం మాజీఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆరు గ్యారెంటీల పేరుతో ప్రజలను మభ్యపెట్టి ఓట్లు వేయించుకున్న కాంగ్రెస్ పార్టీ వాగ్దానాలను అమలు చేయడంలేదని ఆరోపించారు. రైతుల రూ.2 రుణమాఫీ అమలైన వారు కాంగ్రెస్‌కు ఓటేయాలని, అమలు కానివారు బీఆర్‌ఎస్‌కు ఓటు వేయాలని పిలుపునిచ్చారు.

సీఎం నుంచి హామీ ఇప్పించుకోలేని అసమర్థ ఎమ్మెల్యే
- ఎమ్మెల్సీ సత్యవతిరాథోడ్

ఇటీవలె మానుకోటకు వచ్చిన సీఎం రేవంత్‌రెడ్డి నుంచి నియోజకవర్గ అభివృద్ధి కోసం ఒక్కహామీ కూడా ఇప్పించుకోలేని అసమర్థ ఎమ్మెల్యే మురళీనాయక్ అని ఎమ్మెల్సీ, మాజీమంత్రి సత్యవతిరాథోడ్ ఆరోపించారు. సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్సీ మాట్లాడుతూ అధికారంలోకి వచ్చాక మానుకోట నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎలాంటి కృషి చేయడంలేదని విమర్శించారు. బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు బీరవెల్లి భరత్‌కుమార్‌రెడ్డి, ఎంపీపీ వోలం చంద్రమోహన్, జడ్పీటీసీ రావుల శ్రీనాథ్‌రెడ్డి, మార్క్‌ఫెడ్ డైరెక్టర్ మర్రి రంగారావు, జాటోత్ హరీష్‌నాయక్, నీలం దుర్గేష్, రావుల రవిచందర్‌రెడ్డి, ఊకంటి యాకూబ్‌రెడ్డి మండల పార్టీ అధ్యక్షుడు నజీర్ అహ్మద్, కముటం శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఎంపీగా కవితను గెలిపించాలి..

● నెల్లికుదురు : బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి మాలోత్ కవితను అధిక మెజారిటీతో గెలిపించాలని ఎమ్మెల్సీ సత్యవతిరాథోడ్ పిలుపునిచ్చారు. నెల్లికుదురులోని బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి కవితతో పాటు, మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ హాజరైనారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ఇటీవల నిర్వహించిన మహబూబాబాద్ సభలో జనాలు లేకపోవంతో సీఎం రేవంత్‌రెడ్డి నిరాశతో వెళ్లిపోయారన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ ఎర్రబెల్లి మాధవి, జడ్పీటీసీలు మేకపోతుల శ్రీనివాస్‌రెడ్డి పరిపాటి వెంకట్‌రెడ్డి, మర్రి రంగారావు, నల్లాని నవీన్‌రావు, యాసం రమేష్, ఆకుల జగ్గయ్య, బత్తిని అనిల్, గుండ్ల వెంకన్న దేవేందర్‌రావు, ప్రభాకర్‌రెడ్డి, బిక్కు నాయక్, కొమ్ము అనిల్, కార్యకర్తలు పాల్గొన్నారు.

సీఎంను విమర్శించే నైతికహక్కు బీఆర్‌ఎస్‌కు లేదు

- సభకు జనం రాలేదని తప్పుడు ప్రచారం తగదు
- కరువుకు కారణం మాజీ సీఎం కేసీఆర్ కాదా?
- మానుకోట ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న భూక్య మురళీనాయక్

మహబూబాబాద్ టౌన్, ఏప్రిల్ 21 : సీఎం రేవంత్‌రెడ్డిని విమర్శించే నైతికహక్కు బీఆర్‌ఎస్ నాయకులకు లేదని మానుకోట శాసనసభ్యుడు భూక్య మురళీనాయక్ అన్నారు. రాష్ట్రంలో వందరోజుల పాలనలో కాంగ్రెస్‌పై వ్యతిరేకత వచ్చిందనడం హాస్యాస్పదంగా ఉందన్నారు. మహబూబాబాద్‌లో ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వంద రోజుల పాలనలో సీఎం రేవంత్‌రెడ్డి ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీల్లో ఐదింటిని అమలు చేశారని ఇది బీఆర్‌ఎస్ నేతలకు కన్పించడం లేదా? అని ప్రశ్నించారు. మాజీ మంత్రి సత్యవతిరాథోడ్, ఎమ్మెల్సీ రవీందర్‌రావు జనజాతర సభకు జనం రాకపోవడంతో సీఎం గంటపాటు బస్సులో వేచి ఉన్నారని చెప్పడంలో అర్థం లేదన్నారు. ఎండ వేడిమి ఉండడం వల్ల సాయంత్రం 5 గంటలకు సభ ఉంటుందని తమ కార్యకర్తలకు చెప్పామని నిర్ణీత సమయానికి వేలాది మంది తరలివచ్చారని ఇది కన్పించలేదా అని నిలదీశారు. సీఎం రేవంత్‌రెడ్డి మానుకోట పార్లమెంటరీ నియోజకవర్గ పరిధిలోని ఎమ్మెల్యేలు, నేతలతో దిశానిర్దేశం చేశారని అందుకోసం గంట ముందుగా వచ్చారని పేర్కొన్నారు. మానుకోటలో గిరిజన యూనివర్సిటీ ఏర్పాటుకు మాజీమంత్రి సత్యవతిరాథోడ్ ఎందుకు ప్రయత్నించలేదో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కమిషన్లు వచ్చే పనులు మాత్రమే చేశారు తప్ప ప్రజా అవసరాలను గుర్తించలేదని దుయ్యబట్టారు. ఎన్నికల హామీల్లో అమలు చేయని బీఆర్‌ఎస్ నేతలు కాంగ్రెస్ సర్కార్‌పై తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని విమర్శించారు. అసెంబ్లీ ఎన్నికల ముందు నాగార్జున సాగర్ ప్రాజెక్టులోని నీటిని ఆంధ్రకు తరలించి నీటి సమస్యకు, కరువుకు కారణమైంది మాజీ సీఎం కేసీఆర్ కాదా అని ప్రశ్నించారు. పదేళ్ల బీఆర్‌ఎస్ పాలనతో ప్రజ లు విసిగి వేశారి పోయి మాజీ సీఎం కేసీఆర్‌ను ఇంటికి పంపారని అయినా ఇంకా వారిలో మార్పు రాలేదన్నారు. మిగులు రాష్ట్రంగా ఉన్న తెలంగాణను అప్పుల రాష్ట్రంగా చేసి దివాళా తీయించిన బీఆర్‌ఎస్‌కు పుట్టగతులుండవన్నారు. సీఎం రేవంత్‌రెడ్డిని విమర్శిస్తే సహించేది లేదన్నారు. ఈ సమావేశంలో అర్బన్ అధ్యక్షుడు ఘనపురపు అంజయ్య, రాష్ట్ర అధికారప్రతినిధి చుక్కల ఉదయ్‌చందర్, నాయకులు గుగులోతు దస్రూనాయక్, రమేష్‌చందర్‌రెడ్డి, నీరుటి లక్ష్మీనారాయణ, అంబటి మహేందర్‌రెడ్డి, అల్లం నాగేశ్వర్‌రావు, గొడుగు శ్రీనివాస్, కదిరే సురేందర్, తోట వెంకన్న సతీష్, భూక్య శ్రీను, హరిసింగ్, వెంకటేశ్వర్లు, బండారు వెంకన్న, కోడి శ్రీను, బట్టు శ్రీను, ఎడ్ల రమేష్ పాల్గొన్నారు.

నేడు బీజేపీ అభ్యర్థి సీతారాంనాయక్ నామినేషన్

- హాజరుకానున్న కేంద్రమంత్రి కిరెణ్ రిజిజు

మహబూబాబాద్ రూరల్, ఏప్రిల్ 21 : మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ బీజేపీ ఎంపీ అభ్యర్థిగా సీతారాంనాయక్ సోమవారం నామినేషన్‌ను దాఖలు చేయనున్నారు. ఈకార్యక్రమానికి కేంద్రమంత్రి కిరెణ్ రిజిజు హాజరవుతున్నట్లు బీజేపీ జిల్లా అధ్యక్షుడు యలమంచిలి వెంకటేశ్వర్‌రావు ఆదివారం తెలిపారు. ఉదయం 7.20 గంటలకు ఢిల్లీ నుంచి కేంద్ర మంత్రి బయలుదేరి 9.30 హైదరాబాద్‌కు చేరుకుంటారు. అక్కడ్నుంచి 9.45కు హెలిక్యాప్టర్ ద్వార బయలుదేరి 10.25 మహబూబాబాద్ ఎన్టీఆర్ స్టేడియం సమీపంలో హెలిప్యాడ్ వద్దకు చేరుకుంటారు. ఆపై బస్టాండ్ సెంటర్ నుంచి పట్టణ పురవీధుల గుండా మూడుకొట్ల సెంటర్ వరకు రోడ్‌షో నిర్వహిస్తారు. అనంతరం జిల్లా కలెక్టరేట్ వద్ద ఎంపీ అభ్యర్థి సీతారాంనాయక్ నామినేషన్ కార్యక్రమంలో పాల్గొంటారు. మధ్యాహ్నం 1.20 గంటలకు మహబూబాబాద్ నుంచి నల్గొండకు బయలుదేరి వెళ్తారు. కార్యక్రమంలో రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్, బీజేపీ జాతీయ కార్యవర్గసభ్యుడు గరికపాటి మోహన్‌రావు, మార్తినేని ధర్మారావు పాల్గొనున్నట్లు చెప్పారు.

ఢిల్లీకి బైలెల్లిన గడ్డం సమ్మయ్య

నేడు పద్మశ్రీ పురస్కారం అందించనున్న రాష్ట్రపతి

దేవరుప్పుల(జనగామ), ఏప్రిల్ 21 : చిందుయక్షగాన కళాకారుడు, కళారత్న, హంస అవార్డు గ్రహీత, పద్మశ్రీ పురస్కారానికి ఎంపికైన గడ్డం సమ్మయ్య తన కుటుంబ సభ్యులతో ఆదివారం ఢిల్లీకి బయలుదేరి వెళ్లారు. సోమవారం సాయంత్రం ఆయన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా రాష్ట్రపతి భవన్‌లో పద్మశ్రీ పురస్కారాన్ని అందుకుంటారు. ఈ సందర్భంగా ఆయన 'ఆంధ్రజ్యోతి'తో ఫోన్‌లో మాట్లాడారు. గతంలో ఉమ్మడి వరంగల్ జిల్లాలో అనేక ప్రదర్శనలు ఇచ్చానన్నారు. 1990 నుంచి జనగామ జిల్లా ఏర్పడేంత వరకు వివిధ ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలతో పాటు అక్షరాస్యత వంటి అనేక కార్యక్రమాల్లో ప్రదర్శనలు ఇచ్చానన్నారు. దూరదర్శన్, ఆలిండియా రేడియోతో పాటు మధ్యప్రదేశ్, భిలై, చెన్నై, కర్నాటక, తంజావూరు, మధురై, హంపి, బెంగళూరు. సోలాపూర్, ఢిల్లీలోని బీదర్, హర్యానా, అయోధ్యలో కూడా ప్రదర్శనలు ఇచ్చానన్నారు. పేదరికంలో జన్మించిన తాను ఎన్నో ఒడుదొడుకులను అధిగమించి కూడు, గూడు, కుటుంబం కోసం పడని కష్టం లేదన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తనను గుర్తించినందుకు సంతోషం వ్యక్తం చేశారు. పద్మశ్రీ ఎంపిక కోసం రాష్ట్రప్రభుత్వం సిఫారసు చేయడం ఎప్పటికీ మరువలేనన్నారు. రాష్ట్రపతి చేతుల మీదుగా దేశ రెండో అత్యున్నత పురస్కారాన్ని తాను అందుకోబోతున్నందుకు ఆనందంగా ఉందని అన్నారు. ఈ సందర్భంగా అప్పిరెడ్డిపల్లెతో పాటు, జిల్లా ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

జిల్లాలో గాలిదుమారం


బయ్యారంలో ఓ కొబ్బరిచెట్టుపై పిడుగుపడిన దృశ్యం


సీరోలు మండలం కాంపెల్లిలో ఈదురుగాలులు వీస్తున్న దృశ్యం


సీరోలు మండలకేంద్రంలో వడ్లు తడిసిన దృశ్యం

మహబూబాబాద్ అగ్రికల్చర్/బయ్యారం ఏప్రిల్ 21 : జిల్లాలో సాయంత్రం ఒక్కసారిగా గాలిదుమారం వీచింది. పలు మండలాల్లో బలమైన గాలులు వీయగా.. మరికొన్ని మండలాల్లో చిన్నపాటి గాలులు వీశాయి. దానికి తోడు ఉరుములు, మెరుపులతో కూడిన జల్లులు పడ్డాయి. బయ్యారం మండలం సత్యనారాయణపురంలో ఓ రైతు ఇంట్లో ఉన్న కొబ్బరిచెట్టుపై పిడుగు పడింది. సీరోలు మండల కేంద్రంతో పాటు కాంపెల్లి, మన్నెగూడెం, అందనాలపాడు, చిలుక్కోయలపాడు, ఉప్పరిగూడెం, కొత్తూరు, సంకీస, చింతపల్లిలో భారీ వర్షం పడింది. దీంతో చింతపల్లి జాతీయరహదారిపై ఆరబెట్టుకున్న ధాన్యం వర్షం తడిసి కొట్టుకుపోయింది. దంతాలపల్లి, డోర్నకల్, గార్లల్లో చిన్నపాటిజల్లులు పడ్డాయి. మిగతా మండలాల్లో దట్టంగా మబ్బులు చేసాయి. బలమైన గాలులు వీయడంలో ఆయా మండలాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది.

మానుకోట ఓటు హక్కు వినియోగం ర్యాలీలో కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్ (ఫైల్)




ఓటు హక్కు వినియోగంపై అవగాహన కల్పిస్తున్న స్వీప్ నోడల్ అధికారి మరియన్న (ఫైల్)

ఓటు హక్కు వినియోగంపై విస్తృత ప్రచారం

- ప్రజాస్వామ్యంలో దాని ప్రాధాన్యతను వివరిస్తున్న అధికారులు
- పట్టణాలు, పల్లెల్లో ప్రచార ర్యాలీలు
- సాంస్కృతిక సారథులచే కళా ప్రదర్శనలు

మహబూబాబాద్ టౌన్, ఏప్రిల్ 21 : పార్లమెంట్ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగంపై జిల్లాలో అధికారులు విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. జిల్లా కలెక్టర్ ఎన్నికల అధికారి అద్వైత్‌కుమార్ ఆదేశాలతో స్వీప్ నోడల్ అధికారి మరియన్న నేతృత్వంలో జిల్లాలోని అన్నిమండలాలు, గ్రామాల్లో ర్యాలీలు నిర్వహిస్తూ ఓటు ప్రాధాన్యతను వివరిస్తున్నారు. మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో పోలింగ్ శాతాన్ని పెంచేందుకు అధికారులు కృషి చేస్తున్నారు. 18 సంవత్సరాలు నిండిన యువతీ, యువకులంతా ఓటు హక్కు నమోదు చేసుకునేలా స్వీప్ ఆధ్వర్యంలో జూనియర్, డిగ్రీ కళాశాలల్లో అవగాహన సమావేశాలు ఏర్పాటు చేసి యువకులను ఓటర్లుగా నమో దు చేయడంలో సఫలీకృతులయ్యారు. అంతే కాకుండా ఓటరు జాబితాలో పేర్లు ఉన్నాయా లేవా అని చూసుకుని ఒక వేళ లేకుంటే కొత్తగా ఓటు నమోదు చేసుకోవాలని ప్రచారం చేశారు. త్వరలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకుని పోలింగ్ శాతాన్ని పెంచాలని అధికారులు విజ్ఞప్తి చేస్తున్నారు. జిల్లా కేంద్రంలో ఇటీవల కాలంలో 5 కెరన్ నిర్వహించారు. స్థానిక బస్టాండ్ సెంటర్ వద్ద ప్రారంభమైన ర్యాలీ పురవీధుల గుండా ప్లకార్డులను ప్రదర్శిస్తూ స్థానిక తహసీల్ సెంటర్ వరకు కొనసాగించారు. ఇందులో స్వయంగా జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి అద్వైత్‌కుమార్ సింగ్ పాల్గొని ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు.

ఓటింగ్ శాతం పెంచడమే లక్ష్యం..

పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఓటు హక్కు వినియోగంపై ప్రజలకు అవగాహన పరుస్తున్నారు. గత ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని పట్టణాల్లో పోలింగ్ శాతాన్ని పెంచేందుకు విస్తృత ప్రచారం చేస్తున్నారు. జిల్లా కేంద్రం, మునిసిపల్, అన్ని మండల కేంద్రాల్లో ర్యాలీలు నిర్వహించడంతో పాటు జనసంచారం ఉంటున్న బస్టాండ్‌లు, రైల్వేస్టేషన్లు, మార్కెట్ల వద్ద సాంస్కృతిక సారథులు తన కళా ప్రదర్శనలు, పాటతో ఓటర్లకు అవగాహన కల్పిస్తున్నారు. దీంతోపాటు అన్నిగ్రామాల్లో సైతం ర్యాలీలు చేపట్టి ప్రతి ఒక్కరు ఓటు వేసేలా అవగాహన పరుస్తున్నారు. మరో పక్క 85 సంవత్సరాలు నిండిన, 40 శాతం అంగవైకల్యం ఉన్న వారికి హోం ఓటింగ్ నిర్వహించేందుకు అన్ని ఏర్పా ట్లు పూర్తి చేశారు. పోలింగ్ కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు కల్పిస్తూ ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో నూటికి నూరుశాతం ఓటు హక్కు వినియోగించుకునేలా అధికారులు అహర్నిశలు కృషి చేస్తున్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం లాంటిందని ఐదేళ్లకొకసారి వచ్చే ఎన్నికల్లో ఓటు హక్కును తప్పక వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. మొత్తానికి జిల్లాలోని 18 మండలాలు, 461 గ్రామ పంచాయతీల్లో అత్యధికంగా పోలింగ్ శాతం నమోదు అయ్యేందుకు అధికారులు సర్వశక్తులు ఒడ్డుతున్నారు.

కోడ్ వేళ తస్మాత్ జాగ్రత్త

- వాహనాల తనిఖీని అడ్డుకోకూడదు
- రాజకీయ పార్టీలు ఊరేగింపులు, ర్యాలీలు చేసుకోవచ్చు
- రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయవద్దు

వరంగల్ సిటీ, ఏప్రిల్ 21 : ఎన్నికల ప్రచారం ఇప్పుడిప్పుడే ఊపందుకుంటుంది. ఇప్పటికే ఎన్నికల నియమావళి(మాడల్ కోడ్ ఆఫ్ కండక్ట్)ను పకడ్బందీగా అమలు చేసేందుకు ఎన్నికల అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. నియోజకవర్గాల వారీగా ప్రత్యేక బృందాలను నియమించి వాహన త నిఖీలు చేస్తున్నారు. ప్రచార కార్యక్రమాలు, సభలు, సమావేశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. బ్యాంకుల లావాదేవీలపై నిఘా పెడుతున్నారు. రాజకీయ పార్టీలు, అభ్యర్థులతో పాటు ప్రభుత్వ ఉద్యోగులు సైతం నిబంధనలకు అనుగుణంగా నడుచుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

వాహనాల తనిఖీని అడ్డుకోకూడదు..

ఎన్నికల కోడ్ అమలులో ఉన్న క్రమంలో అధికారులు విస్తృతంగా తనిఖీలు చేస్తుంటారు. వాహనాలను ఆపి పూర్తిగా పరిశీలిస్తారు. దీనిని అడ్డుకునే అధికారం ఎవరికీ లేదు. వాహనాల్లో నిషేధిత వస్తువులు ఉంటే వాటిని స్వాధీనం చేసుకుంటారు. పరిమితికి మించి డబ్బులు ఉంటే లెక్కలు,ఆధారాలు చూపాలని, మద్యం ఉంటే వాహనంతో సీజ్ చేస్తారు. సంబంధిత వ్యక్తులపై క్రిమినల్ కేసులు కూడా నమోదు చేస్తారు.

చేయకూడనివి..

- రాత్రి 10 గంటల నుంచి ఉదయం 6 గంటల వరకు లౌడ్ స్పీకర్లు వినియోగించరాదు.
- పోలింగ్ రోజున ఓటర్ల రవాణాకు వాహనాలు ఉపయోగించకూడదు.
- అనుమతి లేకుండా సభలు, సమావేశాలు నిర్వహించరాదు.
- ఎన్నికల ఫలితాలపై సర్వేలు, ఎగ్జిట్ పోల్స్‌పై నిషేధం.
- ఓటర్లను ప్రలోభాలకు గురి చేయకూడదు.
- పోలింగ్ కేంద్రాల్లోకి అక్రమంగా చొరబడడం, ఈవీఎం, ఇతర దస్త్రాలను తొలగించడం నేరం
- తప్పుడు ప్రకటనలు, పేయిడ్ న్యూస్‌కు అనుమతి లేదు. తాత్కాలిక, శాశ్వత ఉద్యోగుల నియమాకాలు చేయరాదు.
- కోడ్ అమలులో ఉన్నప్పుడు ప్రజాప్రతినిధులు అధికారులను సమీక్షలు, సమావేశాలకు పిలవకూడదు.
- పోలింగ్‌కు 48 గంటల ముందు నుంచే ప్రచారాలు ఆపేయాలి.
- నామినేషన్లు వేసేటప్పుడు మూడు వాహనాలను, కేవలం ఐదుగురిని మాత్రమే ఆర్వో కార్యాలయంలోనికి అనుమతిస్తారు.

చేసుకోదగినవి..

- న్యాయస్థానం అనుమతి ఉన్న ఉద్యోగ నియమాకాల ప్రక్రియను పూర్తి చేయవచ్చు.
- కరువు నివారణ పనులను చేపట్టవచ్చు. కరువు ప్రాంతాలకు ఆహార సరఫరా చేయవచ్చు.
- ప్రత్యర్థి పార్టీ విధి విధానాలను విమర్శించవచ్చు. రాజకీయ పార్టీలు ముందస్తు అనుమతితో ఊరేగింపులు, ర్యాలీలు చేయవచ్చు.

ప్రచారంలో ఇవి చేయవద్దు..

- ప్రజల మధ్య శతృత్వం పెరిగేలా రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయరాదు.
- మతపరమైన ప్రార్థనామందిరాల్లో, కులం, మతం, ప్రాంతం, వర్గం, జాతి విభేదాలు వంటి సున్నితమైన అంశాలతో ప్రచారం చేయవద్దు.
- అనుమతి ఉన్న వాహనాల్లో మాత్రమే వెళ్లి ప్రచారం చేయాలి. ఇందులో ఐదుగురికంటే ఎక్కువగా ప్రయాణించకూడదు.

ఈనెల 26న బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 70 ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
జగదాంబ 70 ఎంఎం ఎ/సి- ఘట్‌కేసర్
First Air Conditioned theatre with Dolby atmos in hyderabad (Single Screen)
రాజధాని 70ఎంఎం ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ | అంజలి 70ఎంఎం ఎ/సి - సికింద్రాబాద్
MYTHRI MOVIE DISTRIBUTORS LLP

ఈనెల 25న బ్రహ్మాండమైన విడుదల



ఎ.ఎం.బి. సినిమాస్ - గచ్చిబౌలి | ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ | ఏషియన్ మినీమార్ట్ - ఆర్.సి.పురం | లక్ష్మీకళ సినీప్లెడ్ - మూసాపేట్
మీ అభిమాన థియేటర్లలో
GLOBAL CINEMAS RELEASE




సంధ్య 70 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.15,2.15,6.15,9.15
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
రాజధాని 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15 | జగదాంబ - ఘట్‌కేసర్ 11.30,9.30
శ్రీకృష్ణ 35 - కాటేదాన్ 2.15,9.00 | పద్మావతి - కాచిగూడ 2.45,9.30 | వర్టెక్స్ - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
MYTHRI MOVIE DISTRIBUTORS LLP

ఈనెల 26న బ్రహ్మాండమైన విడుదల



GANESH BHARI 9296509333

RE-RELEASE BLOCKBUSTER
FAST FILLING ALL OVER LOWEST TICKET RATES



శాంతి 70 ఎంఎం - నారాయణగూడ
11.00,2.00,6.00,9.00
GLOBAL CINEMAS RELEASE

HIT SUPER HIT నేడే చూడండి



సప్తగిరి 70 - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్ 11.00,2.00,6.00,9.00
మహాలక్ష్మి 70ఎంఎం - కొత్తపేట 2.30,9.45
SUCHIN CINEMAS THRO NTR CINEMAS 9030161717

విజయవంతమైన 4వ వారం



దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.15,2.30,6.00,9.15

SUPER HIT నేడే చూడండి



సంధ్య 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.00,6.00,9.00
అంజలి 70 ఎంఎం - సికింద్రాబాద్ 6.00,9.15
SRIMANI ENTERTAINMENTS 9849703118

విజయవంతమైన 2వ వారం



అర్జున్ 70ఎంఎం - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30 | మెగా 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00

విజయవంతమైన 3వ వారం



సుదర్శన్ 35 ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.30,6.00,9.30

కోలాహలంగా జిల్లాస్థాయి అథ్లెటిక్స్ ఎంపిక పోటీలు



జిల్లా స్థాయి ఎంపిక పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులు

వరంగల్ స్పోర్ట్స్, ఏప్రిల్ 21: జిల్లా అథ్లెటిక్స్ ఆధ్వర్యంలో హనుమకొండలోని జేఎన్ఎస్‌లో జిల్లాస్థాయి అథ్లెటిక్స్ క్రీడా ఎంపిక పోటీలు ఆదివారం కోలాహలంగా ప్రారంభమయ్యాయి. అండర్-14 బాలబాలికల విభాగంలో 100, 600 పరుగు పందెంతో పాటు అండర్-16 విభాగంలో 100, 400, 800, 2వేల మీటర్ల పరుగు పందెంలో ఎంపిక పోటీలు నిర్వహించడం జరిగిందని అథ్లెటిక్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సారంగపాణి తెలిపారు. అదే విధంగా అండర్-18 బాలబాలికల విభాగంలో 100, 400, 800, 1500, 5000 మీటర్స్‌తోపాటు అండర్-20 బాలికలకు 100, 400, 800, 1500, 5000, మెన్ అండ్ ఉమెన్ విభాగంలో ఎంపిక పోటీలు నిర్వహించడం జరిగిందన్నారు. జిల్లా వ్యాప్తంగా ఎంపిక పోటీల్లో 150 మంది బాలబాలికలు పాల్గొన్నట్లు సారంగపాణి తెలిపారు. జిల్లా స్థాయిలో ప్రతిభ కనబర్చిన క్రీడాకారులను ఈ నెల 28న సూర్యపేట జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో అథ్లెటిక్స్ కోచ్‌లు, టెక్నికల్ అఫీషియల్స్ అసోసియేషన్ బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు బావిలో పడి రైతు మృతి

▸▸ మహబూబాబాద్ మండలం ఉత్తరతండాలో ఘటన



బోడ రమేష్ (ఫైల్)

మహబూబాబాద్ రూరల్, ఏప్రిల్ 21 : ప్రమాదవశాత్తు వ్యవసాయ బావిలో పడి యువ రైతు మృతి చెందిన ఘటన ఉత్తరతండాలో ఆదివారం చోటు చేసుకుంది. మానుకోట రూరల్ ఎస్సై దీపికరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం... ఉత్తరతండాకు బోడ కిషన్-కమ్లీ దంపతులకు ఇద్దరు కుమారులు, కుమార్తె సంతానం. వారికున్న 2.20 ఎకరాల్లో వరిపంటను సాగు చేశారు. ఈ క్రమంలో వరిపంటకు నీరు పెట్టేందుకు వ్యవసాయ బావి వద్దకు తండ్రి బోడ కిషన్‌తో కలిసి కుమారుడు బోడ రమేష్(35) వెళ్లాడు. మోటారుకు లెవల్ ఆగడంలేదని పైపును కదిలిస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు పైపుఊడి పక్కనే ఉన్న బావిలో పైపుతో సహా కుమారుడు రమేష్ పడ్డాడు. ఇది గమనించిన తండ్రి కిషన్ కొడుకును కాపాడుకునేందుకు తాను కట్టుకున్న దోతిని విప్పి కొడుకుకు అందించే ప్రయత్నం చేసినప్పటికీ రమేష్‌కు ఈతరాకపోవడంతో బావిలో మునిగి మృతి చెందాడు. కన్న కొడుకు కళ్లముందే మృతి చెందడంతో కిషన్ బోరున విలపించాడు. మృతుడు రమేష్‌కు భార్య సరిత, కుమారుడు, కుమార్తె ఉన్నారు. మృతుడి తండ్రి కిషన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై దీపికరెడ్డి తెలిపారు. విషయం తెలుసుకున్న మహబూబాబాద్ ఎంపీ మాలోతు కవిత ఉత్తరతండాకు చేరుకుని రమేష్ మృతదేహంపై పూలమాల వేసి నివాళ్లర్పించారు. అనంతరం కుటుంబసభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు.

ఎన్‌కౌంటర్‌పై న్యాయవిచారణ జరిపించాలి

▸▸ సీపీయూఎస్ఐ పార్టీ దళిత బహుజన శ్రామిక విముక్తి నేత వెంకన్న

మహబూబాబాద్, ఏప్రిల్ 21 (ఆంధ్రజ్యోతి) : చత్తీస్‌ఘడ్ రాష్ట్రంలో ఈ నెల 16న జరిగిన ఎన్‌కౌంటర్‌పై న్యాయవిచారణ జరిపించాలని సీపీయూఎస్ఐ పార్టీ దళిత బహుజన శ్రామిక విముక్తి తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి దైద వెంకన్న అన్నారు. ఆయన పేరిట 'ఆంధ్రజ్యోతి' కార్యాలయానికి ఆదివారం పంపిన లేఖలో పలుఅంశాలను పేర్కొన్నారు. దేశంలో ఖనిజ సంపదను బహుళజాతి సంస్థలకు అప్పగించడం కోసమే నరహంతక బీజేపీ, మోదీ, అమిత్‌షాలు ఆదివాసీ గిరిజన ప్రాంతాల్లో దండ కారణ్యంలోకి వేలాది సోల్జర్, బలగాలను దింపి అమాయక ఆదివాసీ బిడ్డలను నిర్బంధించి హింసిస్తూ, హత్యలు చేస్తున్నారన్నారు. మరోపక్క మావోయిస్టు సభ్యులను పార్టీ అంతర్గత సమాచారం కోసం చిత్రహింసలు పెట్టి కాల్చిచంపి బూటకపు ఎన్‌కౌంటర్ చేస్తూ ఎదురు కాల్పుల్లో మావోయిస్టు ఎన్‌కౌం టర్ అంటూ కట్టుకథలు అల్లుతున్నారని ఆరోపించారు. హిడ్మా ఆపరేషన్ అంటూ ఒక విప్లవకారుడి కోసం వందల కోట్ల రూపాయల ప్రజాధనాన్ని ఇన్‌ఫార్మర్ వ్యవస్థకు, పోలీస్ వ్యవస్థకు ఖర్చు చేస్తూ వృథా చేస్తున్నారని చెప్పారు.

నిజంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల అభ్యున్నతికి పాటు పడాలనే తపన పాలక వర్గాలకు ఉన్నట్లయితే నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించాలని, పేదలకు సంక్షేమ ఫలాలను అందించాలని, పేదల అభివృద్ధి ముఖ్యం కాదు.. కేవలం విప్లకారులని అంతం చేయడమే ముఖ్యమన్నట్లు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవహారిస్తున్నాయని దైద వెంకన్న చెప్పారు. 15 రోజుల్లో 70 మందిని ఎన్‌కౌంటర్ల పేరిట హత్య చేశామని అమిత్‌షా పత్రిక ముఖంగా ప్రకటించడం సమాజం గమనించాలన్నారు. దేశంలో ఇంత శాతం విద్య, ఇంత శాతం వైద్యం, ఇంత మందికి ఉద్యోగాలు కల్పించామని, పదిసం వత్సరాల్లో చెప్పలేని మోదీ, అమిత్‌షాలు 70 మంది ఆదివాసీ బిడ్డల్ని హత్య చేశామని చెప్పడం సిగ్గు చేటన్నారు. ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు మతోన్మాద ఫాసిస్టు బీజేపీ, మోదీ ప్రభుత్వాన్ని గద్దె దించాలన్నారు. వెంటనే ఛత్తీస్‌ఘడ్ అడవుల్లో ఉన్న పోలీస్ బలగాలను వెనక్కి రప్పించి, కూంబింగ్‌ను నిలిపివేయాలన్నారు. అమాయక అదివాసీ బిడ్డలను బూటకపు ఎన్‌కౌంటర్లలో హత్య చేసిన పోలీసులకు శిక్షపడేలా సుప్రీంకోర్టు న్యాయమూర్తిచే న్యాయవిచారణ జరిపించాలన్నారు. ఛత్తీస్‌ఘడ్ ఎన్‌కౌంటర్లను అన్ని విప్లవశక్తులు, వామపక్షాలు, విద్యార్థి, యువజన, మహిళ, విద్యావేత్తలు, మేథావులు, కవులు, ముక్తకంఠంతో ఖండించాలని పిలుపునిచ్చారు.

రెండు ద్విచక్ర వాహనాలు ఢీ

▸▸ ఇరువురు మృతి



జస్వంత్ (ఫైల్)




మోహన్ (ఫైల్)

డోర్నకల్ (మహబూబాబాద్ జిల్లా), ఏప్రిల్ 21 : రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని ఇద్దరు మృతి చెందిన సంఘటన డోర్నకల్ శివారులో ఆదివారం చోటు చేసుకుంది. డోర్నకల్ సీఐ ఉపేందర్ రావు తెలిపిన వివరాల ప్రకారం... మండలంలోని వెన్నారం గ్రామపంచాయతీ శివారు రామకుంటతండాకు చెందిన తేజావత్ జస్వంత్ నాయక్(23) బంధువు మంగీలాల్‌తో కలిసి డోర్నకల్‌నుంచి వెన్నారంకు వెళ్తున్నారు. అదే సమయంలో ఖమ్మం జిల్లా కాశీరాజుగూడెం ఆరేకోడు తండాకు చెందిన బానోత్ మోహన్(47) భార్య పార్వతి, కూతురు అనూషతో కలిసి ద్విచక్ర వాహనంపై డోర్నకల్ వైపు వస్తున్నారు. ఇండియన్ గ్యాస్ గోదాం వద్దకు రాగానే జస్వంత్ తన ద్విచక్ర వాహనం ముందు వెళ్తున్న ఓ వాహనం ఓవర్‌టెక్ చేసే సమయంలో ఎదురుగా వస్తున్న బానోత్ మోహన్ ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టాడు. ఈ ఘటనలో జస్వంత్, మంగీలాల్, మోహన్‌లకు తీవ్ర గాయాలు కాగా, పార్వతి, అనూషలు గాయపడ్డారు. స్థానికులు, పోలీసులు వెంటనే 108 ద్వారా చికిత్స నిమిత్తం మహబూబాబాద్ జిల్లా ఆస్పత్రికి తరలించారు. వారిని పరీక్షించిన వైద్యులు అప్పటికే జస్వంత్ మృతి చెందినట్లు నిర్ధారించారు. బానోత్ మోహన్ చికిత్స పొందుతూ మృతి చెందాడు. మంగీలాల్ పరిస్థితి విషమంగా ఉండడంతో బంధువులు మెరుగైన చికిత్స కోసం ఖమ్మంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. బానోత్ మోహన్ భార్య పార్వతి, కూమార్తె అనూష మహబూబాబాద్ ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ప్రమాదానికి గురైన రెండు ద్విచక్ర వాహనాలను పోలీస్‌స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

ఓపెన్ వర్సిటీతో ఉపాధి, ఉద్యోగ అవకాశాలు

▸▸ వర్సిటీ డిప్యూటీ డైరెక్టర్ సమ్మయ్య



మాట్లాడుతున్న డిప్యూటీ డైరెక్టర్ సమ్మయ్య

కేయూ క్యాంపస్, ఏప్రిల్ 21 : అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీతో ఉద్యోగ, ఉపాధి అవకాశాలున్నాయని అంబేద్కర్ ఓపెన్ వర్సిటీ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ డి.సమ్మయ్య అన్నారు. ఆదివారం హనుమకొండ కాకతీయ ప్రభుత్వ డిగ్రీ కళాశాల బీఆర్ అంబేద్కర్ ఓపెన్ వర్సిటీ స్టడీ సెంటర్ నేతృత్వంలో స్టూడెంట్ ఇండక్షన్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా స్టడీ సెంటర్ కోఆర్డినేటర్ డాక్టర్ ఆలువాల సంజీవయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో డీడీ సమ్మయ్య ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. అంబేద్కర్ స్టడీ సెంటర్ అందిస్తున్న కోర్సులను సద్వినియోగం చేసుకుని, కష్టపడి చదివి వృద్ధిలోకి వచ్చారని చెప్పారు. విద్యార్థులకు సపోర్టు సర్వీసెస్‌పై మార్గదర్శకం చేశారు. తరగతులను సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. స్టడీ సెంటర్ కోఆర్డినేటర్ డాక్టర్ ఆలువాల సంజీవయ్య మాట్లాడుతూ.. ఓపెన్ ఎడ్యుకేషన్‌పై విద్యార్థులకు పలు సందేహాలను నివృత్తి చేశామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ శ్రవణ్‌కుమార్, సతీశ్, వేణుమాధవ్, కుమారస్వామి, నవ్య రాణి, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.



ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

కడియం శ్రీహరిని కొనే దమ్ము ఎవరికీ లేదు!

ఆంధ్రజ్యోతి ప్రతినిధి : కావ్య హిందువు కాదనే ప్రచారం ఎందుకు జరుగుతోంది.. అసలు వాస్తవం ఏమిటీ..?

కడియం శ్రీహరి : కావ్య నా కూతురు. నేను షెడ్యూల్ కులానికి చెందిన వ్యక్తిని. నా చదువులు, రాజకీయం మొత్తం ఎస్సీ వ్యక్తిగానే సాగింది. సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం తండ్రీ కులమే పిల్లలకు వర్తిస్తది. అది తెలియకుండా మాట్లాడుతున్నారు. ఆమె స్పెషల్ మ్యారేజ్ యాక్ట్ కింద వివాహం చేసుకున్నది. ఈ యాక్ట్ ప్రకారం దంపతులు ఎవరి మతాన్ని వారు కొనసాగించుకోవచ్చు. సుప్రీం కోర్టు తీర్పుపై అవగాహన లేకుండా మాట్లాడుతూ ప్రజలను అ యోమయానికి గురి చేస్తున్నారు. వందకు వందశాతం కడియం కావ్య షెడ్యూల్ కులానికి, హిందు మతానికి చెందిన మహిళ.

కాంగ్రెస్‌లో మీరు కొత్త.. మిగతా నేతల నుంచి ఎలాంటి సహకారం లభిస్తోంది..?

కాంగ్రెస్ పార్టీ నుంచి పూర్తి సహకారం లభిస్తోంది. ఎమ్మెల్యేలు, పార్టీ శ్రేణులు కావ్య అభ్యర్థిత్వానికి పూర్తిగా మద్దతుగా నిలుస్తున్నారు. వరంగల్ పార్లమెంట్ పరిధిలో కాంగ్రెస్ బలంగా ఉంది. ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లలో కాం గ్రెస్ ఎమ్మెల్యేలే ఉన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు భారీగా ఓటింగ్ లభించింది. కార్యకర్తలు కూడా కావ్యను ఎంపీగా లోక్‌సభకు పంపించాలనే లక్ష్యంతో పని చేస్తున్నారు. అందరి సహకారంతో కావ్య మంచి మెజార్టీతో గెలవబోతున్నారు.

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి, వరంగల్)

నా రాజకీయ జీవితం తెరిచిన పుస్తకం అని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. డాక్టర్ కడియం కావ్యను వరం గల్ ఎంపీ అభ్యర్థిగా కాంగ్రెస్ అధిష్ఠానం ప్రకటించిన తరువాత వరంగల్ పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లలో విస్తృతంగా ప్రచారం మొదలు పెట్టామ న్నారు. బూత్ స్థాయి నుంచి మండల స్థాయి, నియోజకవర్గ స్థాయి సమావేశాలు నిర్వహిస్తున్నాం.చౌకబారు, దిగజారుడు విమర్శలు చేయవద్దన్నారు. కడియం శ్రీహరి ఎన్నడు కూడా డబ్బులకు అమ్ముడు పోయే వ్యక్తి కాదు. ఏనాడు కూడా అవినీతి కి, భూ కబ్జాలకు పాల్పడలేదని నా వ్యక్తిగ త్వాన్ని డ్యామేజ్ చేసేందుకు ఇలాంటి ప్రచా రం చేస్తున్నారని తదితర అంశాలపై ఆంధ్రజ్యోతికి ఇచ్చిన ఇంటర్వ్యూలో కడియం ప్రస్తావించారు.

ఆంధ్రజ్యోతి ప్రతినిధి : ఎన్నికల ప్రచారం ఎలా జరుగుతోంది..? ఏలాంటి స్పందన వస్తోంది..?

కడియం శ్రీహరి : డాక్టర్ కడియం కావ్యను వరంగల్ ఎంపీ అభ్యర్థిగా కాంగ్రెస్ అధిష్ఠానం ప్రకటించిన తరువాత వరంగల్ పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లలో విస్తృతంగా ప్రచారం మొదలు పెట్టాం. బూత్ స్థాయి నుంచి మండల స్థాయి, నియోజకవర్గ స్థాయి సమావేశాలు నిర్వహిస్తున్నాం. సోషల్ మీడియా సమావేశాలు, ప్రతీ రోజు ఉదయం వాకర్స్‌ను కలుసుకుంటున్నాం. ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోంది.

ఆంధ్రజ్యోతి ప్రతినిధి : కూతురు రాజకీయ భవిష్యత్ కోసమే శ్రీహరి పార్టీకి ద్రోహం చేశారని బీఆర్ఎస్ అంటుంది కదా..?

కడియం శ్రీహరి : బీఆర్ఎస్‌కు రాజీనామా చేయడానికి ప్రధాన కారణం పార్టీ సంస్థాగతంగా నిర్మాణం లేకపోవటం.. పార్టీలో అంతర్గత ప్రజాస్వామ్యం లేకపోవటమే. అసెంబ్లీ ఎన్నికలకు ముందు, ఆ తరువాత కూడా కేసీఆర్, కేటీఆర్, హరీష్‌రావులకు పార్టీ నిర్మాణం గురించి చెప్పిన పట్టించుకోకపోవటం, అలాగే కడియం కావ్యను ఎంపీ అభ్యర్థిగా ప్రకటించిన తరువాత బీఆర్ఎస్ నాయకులు ఎవరు కూడా సహకరించకపోవటం, ఒక్క నియోజకవర్గ స్థాయి సమావేశాన్ని నిర్వహించకపోవటంతో కడియం కావ్య అభ్యర్థిత్వాన్ని వారు వ్యతిరేకిస్తున్నట్లుగా నేను అభిప్రాయపడ్డాను. వాస్తవంగా ఎవరు లేని పరిస్థితుల్లో కడియం కావ్యకు టికెట్ ఇచ్చారు. మొదటి అరూరి రమేష్‌కు టికెట్ ఇవ్వాలని అందరం సూచించాము. అయితే ఆయన టికెట్ నిరాకరించి వేరే పార్టీలోకి వెళ్లి పోయారు. సిట్టింగ్ ఎంపీ దయాకర్‌కు టికెట్ ఇచ్చే విషయంలో కేసీఆర్ ఎందుకో సుముఖంగా లేరు. తాటికొండ రాజయ్య అప్పటికే పార్టీ నుంచి బయటకు వెళ్లిపోయారు. దీంతో ఎవరు లేని పరిస్థితుల్లో కావ్యకు టికెట్ ఇచ్చారు. అయితే వరగంల్ నేతల నుంచి సరైరా సహకారం లేకపోవటం వల్లే నిర్ణయం తీసుకోని బయటకు వెళ్లాల్సి వచ్చింది. పార్టీకి ద్రోహం చేయాలనే ఉద్దేశ్యంతో కాదు.

ఆంధ్రజ్యోతి ప్రతినిధి : పార్టీ ఫండ్ తీసుకుని కాంగ్రెస్‌లోకి జంప్ అయ్యారనే ఆరోపణలపై మీరేమంటారు..?

కడియం శ్రీహరి : కేసీఆర్‌కు భక్తి ఎక్కువ.. దేవుడిపై నమ్మకం కూడా ఎక్కువ.. కడియం కావ్యను అభ్యర్థిగా ప్రకటించి డబ్బులు కూడా ప్రచారం కోసం ఇచ్చామని ఆయన ప్రమాణం చేసి చెప్పినట్లైయితే అభ్యర్థిని విరమించుకోవడానికి సిద్ధంగా ఉన్నాం.. నేను కూడా ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసేందుకు సిద్ధంగా ఉన్నాం. చౌకబారు, దిగజారుడు విమర్శలు చేయవద్దు. కడియం శ్రీహరి ఎన్నడు కూడా డబ్బులకు అమ్ముడు పోయే వ్యక్తి కాదు. ఏనాడు కూడా అవినీతికి పాల్పడ లేదు.. భూ కబ్జాలకు పాల్పడ లేదు. దందాలు చేయలేదు. నా వ్యక్తిగతాన్ని డ్యామేజ్ చేసేందుకు ఇలాంటి ప్రచారం చేస్తున్నారు. ఏ ఆధారం ఉన్నా బయట పెట్టండని బీఆర్ఎస్ నాయకులకు సవాల్ చేస్తున్నాను. నా సవాల్‌ను స్వీకరించకపోతే బీఆర్ఎస్ చేసే విమర్శలు నిరాధారమైనవని ప్రజలు భావిస్తారు.

ఆంధ్రజ్యోతి ప్రతినిధి : కూతురిని నాన్న గెలిపిస్తాడా..?

కడియం శ్రీహరి : కూతురిని నాన్న గెలిపించటం కాదు. కూతురిని ప్రజలు గెలిపించాలి. ప్రజల ఆశీర్వాదం ఉండాలి. కూతురికి నాన్న ఆశీర్వాదం ఉంటుంది. ఉమ్మడి వరంగల్ జిల్లా రాజకీయాల్లో కడియం శ్రీహరి గురించి ప్రజలకు పూర్తిగా తెలుసు. ఏనాడు భూకబ్జాలకు పాల్పడలేదు. ఏ రకమైన అవినీతికి పాల్పడలేదు. కాంట్రాక్టులు తీసుకోలేదు. నాపై తీవ్రస్థాయిలో విరుచుకపడుతున్న బీఆర్ఎస్ నాయకులు అక్కసుతో, అసహనంతో మాట్లాడుతున్నట్లు కనిపిస్తోంది. నేను ప్రత్యేకంగా దయాకర్‌రావు, పల్లా రాజేశ్వర్‌రెడ్డికి సవాల్ విసురుతున్నాను. నేనే ఏ రకంగా అవినీతికి పాల్పడ్డట్లు, భూకబ్జాలు, కాంట్రాక్టులు తీసుకున్నట్లు ఏమైనా ఆధారాలు ఉంటే బయట పెట్టండి. నేను ప్రజలకు క్షమాపణలు చెప్పి రాజకీయాల నుంచి తప్పుకుంటాను. దయాకర్‌రావు, పల్లా రాజేశ్వర్‌రెడ్డి ప్రభుత్వాన్ని అడ్డు పెట్టుకుని వ్యాపారాలు చేస్తున్నారో.. మెడికల్ కాలేజీలు, యూనివర్సిటీ తెచ్చుకున్నారో ఆధారాలతో చూపిస్తా.. వారు రాజకీయాల నుంచి తప్పుకుంటారా.. నిజంగా నైతికత ఉంటే నా సవాల్‌ను వారు స్వీకరించాలి.. లేదంటే పనికి మాలిన విమర్శలు మానుకోవాలి.

కొరడా ఝులిపిస్తున్న బల్దియా కమిషనర్

▸▸ శానిటరీ ఇన్‌స్పెక్టర్‌కు షోకాజు నోటీసులు

వరంగల్ కార్పొరేషన్, ఏప్రిల్ 21 : గ్రేటర్ వరంగల్ నగర పాలక సంస్థ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే విధుల్లో అలసత్వం వహించే సిబ్బందిపై కొరడా ఝులిపిస్తున్నారు. బల్దియాలో విధుల్లో చేరినప్పటి నుంచి ప్రతీ శాఖ ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశాలు నిర్వహిస్తూ గతంలో మాదిరిగా విధులు నిర్వర్తిస్తే చెల్లదని హెచ్చరిస్తున్నారు. ఇటీవల బాలసముద్రంలోని వెహికిల్ షెడ్ నుంచి డీజిల్ చోరీకి పాల్పడిన ఉద్యోగిపై సస్పెన్షన్ వేటు వేశారు. అక్కడి అధికారులను సైతం హెచ్చరిస్తూ అధికారుల పర్యవేక్షణ లోపించడం వల్లనే దొంగతనాలు జరుగుతున్నాయని, ఇకపై ఏదైనా తప్పు జరిగితే అధికా రులదే బాధ్యత అని హెచ్చరిస్తూ మౌఖిక ఆదేశాలు జారీ చేసినట్లు తెలిసింది. తాజాగా శనివారం నగరంలో ఆకస్మిక తనిఖీలలో భాగంగా కమిషనర్ శానిటేషన్ ప్రధాన అధికారి డాక్టర్ మల్లం రాజేశ్‌తో కలిసి కాశిబుగ్గ 14వ డివిజన్‌లో పర్యటించారు. ఈ క్రమంలో కమిషన్‌కు చెత్తా, చెదారంలో కూడిన డ్రైనేజీ కనిపించింది. మునిసిపల్ సిబ్బంది ఇటువైపు కూడా చూడడం లేదని, రోడ్లు, డ్రైయినేజీలు శుభ్రం చేయడం లేదని స్థానికులు కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. దీంతో సంబంధిత శానిటరి ఇన్‌స్పెక్టర్ ఇశ్రం శ్రీనును పిలిపించి మందలించింది. కమిషనర్ కార్యాలయం నుంచి ఆదివారం సాయంత్రం షోకాజు నోటీసు (మెమో) జారీ చేస్తూ ఉత్తర్వులు అందించారు. జరిగిన తప్పుకు వివరణ ఇవ్వాలని సంబంధిత అధికారులను కోరినట్లు తెలిసింది.

చైల్డ్‌లైన్‌కు ఇద్దరు బాలికల అప్పగింత

గిర్మాజీపేట, ఏప్రిల్ 21 : తల్లి వదిలేసి వెళ్లిన ఇద్దరు బాలికలను వరంగల్ ఆర్‌పీఎఫ్ సిబ్బంది చైల్డ్‌లైన్‌కు అప్పగించిన సంఘటన వరంగల్ రైల్వే స్టేషన్‌లో జరిగింది. ఆదివారం వరంగల్ ఆర్‌పీఎఫ్ సీఐ టీఎస్ఆర్ కృష్ణ విలేఖరులకు తెలిపిన ప్రకారం. శనివారం రాత్రి వరంగల్ రైల్వే స్టేషన్‌లో ఆర్‌పీఎఫ్ ఎస్సై ఎస్.కె.సుభాని, మహిళా కానిస్టేబుల్ కుమారి నీలం మింజి విధి నిర్వహణలో భాగంగా రైల్వేస్టేషన్‌లో తనిఖీలు చేపట్టింది. మొదటి ప్లాట్‌ఫాం వైపు ఉన్న టికెట్ బుకింగ్ కార్యాలయం వద్ద రాత్రి 10.15 గంటల సమయంలో అనుమానాస్పదంగా తొమ్మిది, ఏడు సంవత్సరాల వయస్సు కలిగిన ఇద్దరు బాలికలు ఎస్సై, మహిళా కానిస్టేబుల్‌లకు కనిపించారు. వారి దగ్గరకు వెళ్లి అడుగగా వచ్చిరాని తెలుగులో తమను తల్లి వదిలేసి వెళ్లిపోయిందని, తమది కర్నాటక హుబ్లీ అని చెప్పారు. వెంటనే చిన్నారులను వరంగల్ ఆర్‌పీఎఫ్ ఠానాకు తరలించి చైల్డ్‌లైన్ 1098కు సమాచారమిచ్చి, చిన్నారులకు భోజనం, బిస్కెట్లు అందచేసినట్లు సీఐ తెలిపారు. పిల్లలతో మాట్లాడితే తల్లితో కలిసి నెల రోజుల క్రితం వరంగల్‌లోని అంకుల్ ఇంటికి వచ్చా మని, శనివారం తల్లి తమను రైల్వేస్టేషన్‌లో వదిలివెళ్లినట్లు చెప్పారని సీఐ తెలిపారు. అనంతరం చైల్డ్‌లైన్ ప్రతినిధి మౌనికకు ఇద్దరు చిన్నారులను అప్పగించగా హనుకొండలోని ప్రభుత్వ బాలసదనంలో చేర్పినట్లు సీఐ తెలిపారు.

కార్పొరేట్ సంస్థలకు దేశాన్ని తాకట్టు పెట్టిన మోదీ

▸▸ సమన్యాయం జరగాలంటే రాహుల్ ప్రధాని కావాలి

▸▸ పార్టీ సోషల్ మీడియా సెల్ కీలక పాత్ర పోషించాలి

▸▸ కాంగ్రెస్ వరంగల్ ఎంపీ అభ్యర్థి కడియం కావ్య

హనుమకొండ సిటీ/వర్ధన్నపేట, ఏప్రిల్ 21: బడా బాబుల కార్పొరేట్ సంస్థలకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దేశాన్ని తాకట్టు పెట్టాడని వరంగల్ లోక్‌సభ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టరు కడియం కావ్య ఆరోపించారు. ఆదివారం హనుమకొండలోని జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో వరంగల్ పార్లమెంట్ స్థాయి సోషల్ మీడియా సమావేశం జరిగింది. టీపీసీసీ సోషల్ మీడియా కార్యదర్శి, వరంగల్ పార్లమెంట్ ఇన్‌చార్జ్ ముస్తాక్ నేహల్, హనుమకొండ జిల్లా ఇన్‌చార్జ్ కేతిడి దీపక్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, 'కుడా' చైర్మన్ ఇనుగాల వెంకట్రాంరెడ్డి, వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ తదితర ముఖ్య నేతలతో కలిసి కడియం కావ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. పదేళ్ల మోదీ పాలనలో దేశంలో అరాచకాలు, మత విద్వేషాలు పెరిగాయే తప్ప ప్రజాసంక్షేమం, దేశాభివృద్ధి జరగలేదన్నారు.

రాహుల్‌గాంధీ ప్రధానమంత్రి అవ్వడం ద్వారానే దేశంలోని అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం జరుగుతుందని కావ్య అన్నారు. రాహుల్‌ను ప్రధానమంత్రిగా చేసుకునే బాధ్యత అందరిపై ఉందన్నారు. బీజేపీ ప్రచారం చేస్తున్న అబద్ధాలను తిప్పికొట్టడంలో కాంగ్రెస్ సోషల్ మీడియా సెల్ కీలక పాత్ర పోషించాలని కావ్య సూచించారు.

సోషల్ మీడియా శ్రేణులు సైనికుల్లా పనిచేయాలని హనుమకొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు, పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి సూచించారు.



హనుమకొండ జేఎన్ స్టేడియంలో బాక్సింగ్ క్రీడాకారులతో కడియం కావ్య

రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించిన ఆరు గ్యారంటీలు తోడ్పడ్డాయన్నారు. మేనిఫెస్టోను యువతకు చేరవేస్తే మంచి ఫలితాలు ఉంటాయని వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ సూచించారు.

ప్రచార రథాన్ని ప్రారంభించిన నాయిని, కడియం కావ్య

సమావేశం అనంతరం డీసీసీ భవన్ ఎదుట లోక్‌సభ ఎన్నికల ప్రచార రథాన్ని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డితో కలిసి కడియం కావ్య ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో 'కుడా' చైర్మన్ ఇనుగాల వెంకట్రాం రెడ్డి, టీపీసీసీ సభ్యులు నమిండ్ల శ్రీనివాస్, బత్తిని శ్రీనివాస్‌రావు, ఈవీ శ్రీనివాస్‌రావు, టీపీసీసీ ఎస్‌సీ సెల్ కో-ఆర్డినేటర్ మోజెస్ ఆనంద్, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు బంక సరళా యాదవ్, కార్పొరేటర్లు తోట వెంకటేశ్వర్లు, పోతుల శ్రీమాన్, జక్కుల రవీందర్ యాదవ్, ఇనుగాల రాంప్రసాద్ యాదవ్ పాల్గొన్నారు.

అరూరి ధన బలంతో విర్రవీగుతున్నాడు..

వర్ధన్నపేట సమావేశంలో కడియం కావ్య

బీజేపీ లోక్‌సభ అభ్యర్థి, మాజీఎమ్మెల్యే అరూరి రమేశ్ ధన బలంలో విర్రవీగుతున్నాడని కడియం కావ్య విమర్శించారు. ఆదివారం హనుమకొండ హంటర్ రోడ్డులోని ఓ ఫంక్షన్ హాల్‌లో ఎమ్మెల్యే నాగరాజు అధ్యక్షతన వర్ధన్నపేట నియోజకవర్గ సమావేశం జరిగింది. వరంగల్ పార్లమెంట్ ఇన్‌చార్జ్, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి, డీసీసీ బ్యాంకు చైర్మన్ మార్నేని రవీందర్‌రావు తదితరులు పాల్గొన్నసమావేశాన్ని ఉద్దేశించి కడియం కావ్య మాట్లాడారు. భూకబ్జాలు చేసి అరూరి రమేశ్ ప్రజాభిమానాన్ని కోల్పోయాడని పేర్కొన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమే ఇందుకు నిదర్శనమన్నారు. ప్రజలు మరోసారి బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. సమావేశంలో ఈ నెల 24న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వరంగల్‌కు రాక, సభ నిర్వహణ, నియోజకవర్గం నుంచి శ్రేణుల తరలింపు, ఏర్పాట్లు తదితర అంశాలను ఎమ్మెల్యేలు, ముఖ్య నేతలు చర్చించారు.

అలాగే ఆదివారం ఉదయం మార్నింగ్ వాక్ ప్రచారంలో భాగంగా హనుమకొండ జేఎన్ఎస్‌లో ఎమ్మెల్యేలు రాజేందర్‌రెడ్డి, నాగరాజుతో పాటు పార్టీ ముఖ్య నేతలతో కలిసి వాకర్స్, క్రీడాకారులను కడియం కావ్య కలిసి పలకరిస్తూ ముందుకు సాగారు. ఎన్నికల్లో తనను గెలిపించాలని కోరారు. స్టేడియంలో క్రికెట్ ఆడారు. బాక్సింగ్ గ్లౌజ్ ధరించి పంచ్‌లిచ్చారు. ఇలా ప్రతి ఒక్క క్రీడాకారుడిని కలిసి పరిచయం చేసుకుంటూ ప్రచారంతో సందడి చేశారు.

నేటి నుంచి పుష్‌పుల్ రైలు రద్దు

▸▸ మే 26 వరకు నిలిపివేత..

▸▸ 28 నుంచి మే 22 వరకు కృష్ణ ఎక్స్‌ప్రెస్ దారి మళ్లింపు

గిర్మాజీపేట, ఏప్రిల్ 21 : సికింద్రాబాద్ రైల్వే డివిజన్ పరిధిలో సోమవారం నుంచి వచ్చే నెల 26 వరకు చేపట్టిన రోలింగ్ బ్లాక్ కార్యక్రమంలో భాగంగా వరంగల్ మీదుగా సికింద్రాబాద్, డోర్నకల్‌కు నడిచే పుష్‌పుల్ రైళ్లను దక్షిణ మధ్య రైల్వే రద్దు చేసింది. అలాగే వరంగల్-ఆదిలాబాద్, తిరుపతి వెళ్లు కృష్ణా ఎక్స్‌ప్రెస్ రైళ్లను ఈ నెల 28 నుంచి వచ్చే నెల 22 వరకు వరంగల్‌కు రాకుండా దారిమళ్లిస్తున్నట్లు దక్షిణ మధ్య రైల్వే ఉత్తర్వులు జారీ చేసింది. రైళ్ల పూర్తి, పాక్షిక రద్దు, దారి మళ్లింపులను దృష్టిలో పెట్టుకుని ప్రయాణాలను చేయాలని దక్షిణ మధ్య రైల్వే ప్రయాణికులను కోరింది. ప్రస్తుతం ప్రతీ రోజు ఉదయం 9 గంటలకు సికిందరాబాద్ నుంచి వరంగల్(07462)కు వచ్చి తిరిగి మధ్యాహ్నం 1.45 గంటలకు వరంగల్ నుంచి హైదరాబాద్(07263) వెళ్లే పుష్‌పుల్ రైళ్లను సోమవారం నుంచి మే 26వ తేదీ వరకు పూర్తిగా రద్దు చేశారు. అలాగే ప్రతీ రోజు ఉదయం 6.30 గంటలకు వరంగల్‌లో బయలుదేరే కాజీపేట-డోర్నకల్ ప్యాసింజర్(07753), రాత్రి డోర్నకల్ నుంచి వరంగల్ మీదుగా కాజీపేట(07754)కు వచ్చే డోర్నకల్-కాజీపేట ప్యాసింజర్ పూర్తిగా రద్దు చేశారు. ప్రతి రోజు నడిచే డోర్నకల్-విజయవాడ(07755), విజయవాడ-డోర్నకల్(07756) ప్యాసింజర్ రైళ్లను కూడా ఈ నెల 29 నుంచి మే 22వ తేదీ వరకు పూర్తిగా రద్దు చేశారు.

28 నుంచి వరంగల్‌కు రాని కృష్ణ ఎక్స్‌ప్రెస్

ఈ నెల 28 నుంచి మే 10, మే 15 నుంచి మే 22వ తేదీ వరకు కృష్ణ ఎక్స్‌ప్రెస్ వరంగల్‌కు రాదు. వరంగల్ మీదుగా ఆదిలాబాద్-తిరుపతి మధ్య నడుస్తున్న కృష్ణ ఎక్స్‌ప్రెస్ రైళ్లను ఈ నెల 28 నుంచి మే 10 వరకు, మే 15 నుంచి 22 వరకు వరంగల్ రాకుండా దారిమళ్లించారు. 28 నుంచి మే 9 వరకు, మే 15 నుంచి మే 21 వరకు ఆదిలాబాద్ నుంచి తిరుపతి వెళ్లు కృష్ణ ఎక్స్‌ప్రెస్ సికింద్రాబాద్ నుంచి పగిడిపల్లి, గుంటూరు, తెనాలి, గూడూరు మీదుగా తిరుపతి చేరుకుంటుంది. ఈనెల 29 నుంచి మే10, మే 16 నుంచి మే 22 వరకు తిరుపతి నుంచి కృష్ణ ఎక్స్‌ప్రెస్ గూడూరు, తెనాలి, గుంటూరు, పగిడిపల్లి మీదుగా సికింద్రాబాద్ చేరుకుని ఆదిలాబాద్ వెళ్తుందని అధికారులు తెలిపారు. మే 3, 4 తేదీల్లో సికింద్రాబాద్-సిర్పూర్ కాగజ్‌నగర్ భాగ్యనగర్ ఎక్స్‌ప్రెస్‌ను కాజీపేట-సికింద్రాబాద్ మధ్య పాక్షికంగా రద్దు చేసినట్లు రైల్వే శాఖ పేర్కొంది.

గంజాయితో పట్టుబడిన యువకులు

▸▸ వివరాలు వెల్లడించిన ఏసీపీ దేవేందర్‌రెడ్డి



హనుమకొండ టౌన్, ఏప్రిల్ 21: గంజాయి సేవిస్తూ రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడిన నలుగురు యువకులను అరెస్టు చేసి ఆదివారం రిమాండ్‌కు తరలించినట్లు హనుమకొండ ఏసీపీ దేవేందర్‌రెడ్డి తెలిపారు. ఆయన కథనం ప్రకారం.. హనుమకొండ పోలీస్‌స్టేషన్ పరిధిలోని పద్మాక్షికాలనీ శ్మశానవాటికలో యువకులు గంజాయి సేవిస్తున్నారని పక్కా సమాచారం రావడంతో శనివారం మధ్యాహ్నం ఎస్సై శ్రీనివాస్ సిబ్బందితో సంఘటన స్థలానికి వెళ్లారు. ఆసమయంలో ఆత్మకూరు మండలం పెంచికలపేట గ్రామానికి చెందిన జంగం వంశీకృష్ణ, చిల్పూర్ మండలం వంగాలపల్లి గ్రామానికి చెందిన అరూరి వంశీ, పద్మాక్షికాలనీ ఆనంద్‌నగర్‌కు చెందిన ఐత శివ, పెద్దపల్లి జిల్లా గోదావరిఖనికి చెందిన బుగ్గ నవీన్‌లు గంజాయి సేవిస్తూ రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. నిందితుల నుంచి సుమారు రూ.30వేల విలువ చేసే 2 కిలోల గంజాయితో పాటు రెండు ద్విచక్ర వాహనాలు, నాలుగు సెల్ ఫోన్‌లను స్వాధీనం చేసుకొని రిమాండ్‌కు తరలించారు. కాగా, నిందితులను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన ఇన్‌స్పెక్టర్ వై.సతీష్, ఎస్సైలు శ్రీనివాస్, పరుశురాములు, హెడ్‌కానిస్టేబుల్ రవీందర్‌రెడ్డి, అశోక్, కానిస్టేబుల్ కిరణ్‌ను ఏసీపీ అభినందించారు.

వ్యవసాయ కోర్సులకు 'ఐకార్' నోటిఫికేషన్ విడుదల

వరంగల్ వ్యవసాయం, ఏప్రిల్ 21 : వ్యవసాయ సంబంధిత పీజీ కోర్సుల్లో 2024-25 విద్యా సంవత్సరం అడ్మిషన్ల కోసం ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చర్ రీసెర్చ్ ఆలిండి యా ఎంట్రెన్స్ ఎగ్జామినేషన్ ఫర్ అడ్మిషన్(ఐకార్ ఏఐఈఈఏ పీజీ) 2024 నోటిఫికేష న్ ఇటీవల విడుదల చేసింది. ఈ పరీక్షను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్‌టీఏ) నిర్వహిస్తోంది. పరీక్షల్లో సాధించిన ప్రతిభ ఆధారంగా దేశ వ్యాప్తంగా ఉన్న 74 వ్యవసాయ విశ్వవిద్యాలయాలు అందిస్తున్న కోర్సుల్లో ప్రత్యేకించిన సీట్లలో ప్రవేశాలు కల్పిస్తారు.

విభాగాల కోర్సులు

ప్లాంట్ బయోటెక్నాలజీ, ప్లాంట్‌సైన్సెస్, ఫిజికల్ సైన్సెస్, ఎంటమాలజీ అండ్ నెమటాలజీ, ఆగ్రోనమీ, సోషల్ సైన్సెస్, స్టాటికల్ సైన్సెస్, హార్టికల్చర్, ఫారెస్ట్రీ, కమ్యూనిటీ సైన్స్, యానిమల్ బయోటెక్నాలజీ, వెటర్నరీ సైన్స్ యానిమల్ సైన్సెస్, ఫిషరీస్ సైన్స్, డైయిరీ సైన్స్, డైయిరీ టెక్నాలజీ, అగ్రి బిజినెస్ మేనేజ్‌మెంట్, వాటర్ సైన్స్ అండ్ టెక్నాలజీ.

అర్హత

సంబంధిత విభాగంలో బీఎస్సీ, బీటెక్, బీవీఎస్సీ, బీఎఫ్ఎస్సీ ఉత్తీర్ణులై ఉండాలి. కంప్యూటర్ ఆధారిత పరీక్ష విధానంలో మల్టీపుల్ చాయిస్ ప్రశ్నలు అడుగుతారు. అభ్యర్థులు ఆన్‌లైన్‌లో మే 11 వరకు దరఖాస్తులు చేసుకోవాలి. పరీక్ష జూన్ 29న నిర్వహిస్తారు. హైదరాబాద్/సికింద్రాబాద్/రంగారెడ్డి, కరీంనగర్, వరంగల్‌లో పరీక్ష కేంద్రాలున్నాయి. పూర్తి వివరాలకు www.exams.nta.ac.in వెబ్‌సైట్‌లో సంప్రదించాలి.

విద్య, వైద్యం, ఉద్యోగాల్లో గిరిజన తెగలు వెనుకబాటు

బీజేపీ ఎంపీ అభ్యర్థి అజ్మీర సీతారాంనాయక్



బీజేపీ కార్యాలయంలో మాట్లాడుతున్న సీతారాంనాయక్

మహబూబాబాద్ రూరల్, ఏప్రిల్ 21 : భారతదేశంలో 720 గిరిజన తెగలు ఉన్నాయని, వారికి విద్య వైద్యం, ఉద్యోగాల్లో నేటికివారు ఆమడదూరంలో ఉన్నారని బీజేపీ ఎంపీ అభ్యర్థి అజ్మీర సీతారాంనాయక్ అన్నారు. మహబూబాబాద్ జిల్లాకేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో ఆదివారం పార్లమెంట్ స్థాయి గిరిజన మోర్చా సమ్మేళనంను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 50 లక్షల మంది, దేశవ్యాప్తంగా 12 కోట్ల గిరిజనులు ఉన్నారని చెప్పారు. గిరిజనుల భాషకు నేటికిలిపి లేదన్నారు. 35 సంవత్సరాలు పరిపాలనలో ఉన్న డీఎస్.రెడ్యానాయక్ ఏ ఒక్కరోజు కూడా అసెంబ్లీలో గిరిజనుల గురించి మాట్లాడిన దాఖలాలు లేవన్నారు. ఎంపీ మాలోతు కవిత పార్లమెంట్‌లో గిరిజనుల సమస్యలను ఏనాడైన ప్రస్తావించిన దాఖలాలు ఉన్నాయా అని ప్రశ్నించారు. గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కల్యాణ్‌నాయక్ మాట్లాడుతూ మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో అత్యధికంగా గిరిజన జనాభా ఉందని, ఎంపీ అభ్యర్థి సీతారాంనాయక్‌ను గెలిపించాలని పిలుపునిచ్చారు. బీజేపీ పార్టీ జిల్లా అధ్యక్షుడు యలమంచిలి వెంకటేశ్వర్‌రావు, వెంకటనారాయణరెడ్డి, రాంబాబు, గుగులోతు స్వరూప, మదన్, వద్దిరాజు రాంచందర్‌రావు, ఆకుల శ్రీనివాస్, నాయిని ధర్మారెడ్డి, కృష్ణ, ఇందుభారతి పాల్గొన్నారు.

పూలే, అంబేద్కర్ స్ఫూర్తితో సామాజికోద్యమాలు'

మహబూబాబాద్ టౌన్, ఏప్రిల్ 21 : మహనీయులు జ్యోతిబాపూలే, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో సామాజిక ఉద్యమాలు నిర్వహించాలని చేతి వృత్తిదారుల సమన్వయ కమిటీ రాష్ట్ర కన్వీనర్ ఎంవీ.రమణ, కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.స్కైలాబ్‌బాబు పిలుపునిచ్చారు. మహబూబాబాద్ పెరుమాండ్ల జగన్నాథం భవన్‌లో సామాజిక సంఘాల ఆధ్వర్యంలో ఆదివారం పూలే, అంబేద్కర్ జన జాతర జిల్లా సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో మతోన్మాద బీజేపీని ఓడించడమే సామాజిక శక్తుల కర్తవ్యమన్నారు. బీజేపీ పదేళ్ల పాలనలో దేశవ్యాప్తంగా దళితులపై దాడులు పెరిగాయని ఆవేదన వ్యక్తం చేశారు. 2024 పార్లమెంట్ ఎన్నికల్లో మనుస్మృతి శక్తులు, రాజ్యాంగ శక్తులకు మధ్య పోటీ నెలకొని ఉందని మనుస్మృతి వారసులు బీజేపీని చిత్తుచిత్తుగా ఓడించాలన్నారు. తద్వారా రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలని విజ్ఞప్తి చేశారు. బీజేపీ పదేళ్ల పాలనలో పేదలకు మేలు జరిగిందేమి లేదన్నారు. మత విద్వేషాలు రెచ్చగొడుతున్న బీజేపీకి ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలన్నారు. తాను బీసీనని చెప్పుకుంటున్న ప్రధాని మోదీ బీసీ కులగణన ఎందుకు చేపట్టడం లేదని విమర్శించారు. దేశంలో 56 శాతం ఉన్న బీసీలకు బడ్జెట్‌లో ఒక్కశాతం నిధులు కూడ కేటాయించడం లేదని దుయ్యబట్టారు. నిలువనీడలేని పేదలు ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేసుకుని నివసిస్తుంటే గుడిసెలను కూల్చుతున్నారని వారికి తక్షణమే పట్టాలివ్వాలని డిమాండ్ చేశారు. కేవీసీఎస్ జిల్లా కార్యదర్శి దుడ్డెల రాంమూర్తి, కల్లుగీత కార్మిక సంఘ జిల్లా అధ్యక్షుడు యమగాని వెంకన్న అధ్యక్షవర్గంగా వ్యవహరించిన ఈ సదస్సులో బొల్లం అశోక్, భూక్యా హరినాయక్, బానోత్ వవెంకన్న, దుగ్గి లక్ష్మీనారాయణ, మందుల మహేందర్, అశ్విని, పులిపాక నాగరాజు, శేషం, ప్రశాంత్, విజయలక్ష్మి, ఉమారాణి, ఇంద్ర, దేవనబోయిన మల్లేష్, రోజా పాల్గొన్నారు.



అభివాదం చేస్తున్న సామాజిక సంఘాల నాయకులు



కాంగ్రెస్‌లో చేరుతున్న వారికి కండువాకప్పి ఆహ్వానిస్తున్న భూక్య మురళీనాయక్

రాహుల్‌గాంధీని ప్రధాని చేయడమే లక్ష్యం

- మానుకోట ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్

గూడూరు, ఏప్రిల్ 21 : రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ శ్రేణులు కృషి చేయాలని మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్ అన్నారు. కోబల్‌తండా, భూపతిపేట, చిన్నఎల్లాపురం, గ్రామాల్లో 200 మంది వివిధ పార్టీల నుంచి కాంగ్రెస్‌లో చేరా రు. వారికి ఎమ్మెల్యే కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ఎంపీ మహబూబాబాద్ ఎంపీ అభ్యర్థి పోరిక బలరాంనాయక్‌ను అధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు రమేష్‌చందర్‌రెడ్డి, చిట్టి వెంకటేశ్వర్లు, వెంకట్రావ్, రమణారెడ్డి, సతీష్‌రావు, శ్రీపాల్‌రెడ్డి, అర్రెం వీరస్వామి, చంటి స్వామి పాల్గొన్నారు.

గురుకుల ఉపాధ్యాయుడు బాలాజీకి డాక్టరేట్



గూడూరు, ఏప్రిల్ 21 : మండలంలోని దామెరవంచ ఎస్టీ బాలుర గురుకుల పాఠశాలలో గణితశాస్త్రం బోధిస్తున్న ఉపాధ్యాయుడు హట్కర్ బాలాజీకి ఉస్మానియా యూనివర్సిటీ పరీక్షల నియంత్రణ అధికారి ప్రొఫెసర్ ఎం.రాములు ఆదివారం డాక్టరేట్ ప్రకటించారు. 'ఏ కాంపిటేటివ్ స్టడీ అమాగ్ ట్రైబల్ అండ్ నాన్‌ట్రైబల్‌హైయర్ సెకండరీ స్టూడెంట్ ఇన్ ఎయిర్ అవర్నెస్ అండ్ అకాడమీ మోటివేషన్' అనే అంశంపై ప్రొఫెసర్ డి.బాలరాములు పర్యవేక్షణలో సిద్ధాంత పరిశోధన పూర్తి చేశారు. ఆయన స్వగ్రామం ఖమ్మం జిల్లా కామేపల్లి మండలం గోవింద్రాల గ్రామం, వృత్తిరీత్యా దామెరవంచ గిరిజన బాలుర గురుకుల పాఠ శాలలో గణితం బోధి స్తున్నాడు. కాగా, బాలాజీకి డాక్టరేట్ రావడం పట్ల గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

'వచ్చే ఎన్నికల్లో ఓటమి ఖాయం'

కురవి, ఏప్రిల్ 21 : ఎన్నికలు తప్పుడు వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేయకపోతే కాంగ్రెస్ నాయకుల మెడలో ప్రజలు చెప్పులదండలు వేయడం ఖాయమని మాజీమంత్రి, ఎమ్మెల్సీ సత్యవతిరాథోడ్ విమర్శించారు. కురవిలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్ సత్యవతిరాథోడ్‌ను ఉద్దేశించి జీవితకాలం చెప్పులు వేసుకోకున్న కేసీఆర్ తిరిగి ముఖ్యమంత్రి కాదని విమర్శించడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. రానున్న ఎన్నికల్లో ఓటమి భయంతోనే కాంగ్రెస్ నాయకులు మతిభ్రమించి మాట్లాడుతున్నారని ఆరోపించారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు ఐలు నరహరి, బాదె నాగన్న, బోడ శ్రీను, కల్లెపు శ్రీను, భద్రు, కిషన్, నాగరాజు పాల్గొన్నారు.

ఘనంగా మహావీర్ జయంతి



డోర్నకల్‌లో భగవాన్ మహావీర్ జయంతి సందర్భంగా డోర్నకల్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న జైనులు



గార్లలో మహావీర్ జయంతి సందర్భంగా పట్టణంలో శోభాయాత్ర నిర్వహిస్తున్న జైనులు

డోర్నకల్, ఏప్రిల్ 21 : జైనమత గురువు భగవాన్ మహావీర్ జయంతిని ఆదివారం జైనమతస్తులు ఘనంగా నిర్వహించారు. డోర్నకల్‌లో నూతనంగా నిర్మించిన జైనమందిరం వద్ద ఉదయం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన అనంతరం పూలతో అలంకరించిన వాహనంపై భగవాన్ మహావీర్ విగ్రహాన్ని ఊరేగించారు. భగవాన్ మహావీర్‌ను కీర్తిస్తూ జైనమత మహిళలు ప్రత్యేక గీతాలాపనలు చేశారు. ఈ కార్యక్రమంలో జైన మత పెద్దలు కాల మహేందర్‌కుమార్‌జైన్, సుమీర్‌చంద్‌జైన్, పదంకుమార్‌జైన్, సునీల్‌పాట్నీ, కిశోర్‌కుమార్‌జైన్, యశోదర్‌జైన్, ప్రఫూల్‌జైన్, నరేష్‌జైన్, మౌనికజైన్, భారతిజైన్, రేణుక, మమత, సోనాలి, షర్మిలజైన్, సురేష్‌జైన్, దినేష్‌జైన్, రమేష్‌జైన్ పాల్గొన్నారు.

- గార్ల : మండలకేంద్రంలో జైన్ సమాజ్ ఆధ్వర్యంలో ఆదివారం మహావీర్ జైన్ భగవాన్ జయంతి సందర్భంగా పట్టణంలో జైనులు వైభవంగా శోభాయాత్ర నిర్వహించారు. తొలుత పట్టణంలోని జైన్ మందిరంలో ప్రత్యేక పూజలు జరిపి మహావీర్ జైన్‌చిత్రపటాన్ని ప్రత్యేకంగా అలంకరించిన వాహనంలో ఉంచి పురవిధుల్లో ఊరేగింపును కన్నుల పండువగా నిర్వహించారు. మహిళలు దాండీయా నృత్యాలు చేస్తూ ప్రజలను అలరింప జేశారు జీవోఔర్ జీనేదో విశ్వమే శాంతిహో ఖైబోలో మహావీర్ భగవాన్‌కి జై అనే నినాదాలు చేస్తూ ముందుకు సాగారు. గోదా మహావీర్ జైన్, విజయ కుమార్ జైన్, రావూక మహవీర్‌జైన్, మహేందర్‌జైన్ కాలా వినోద్‌జైన్, నీతిన్‌జైన్, ప్రవీణ్‌జైన్, ఆనంద్ జైన్. సంకిత్‌జైన్, విశాల్‌జైన్. పుష్పజైన్, శోభాజైన్, హిందుజైన్, అంజుజైన్, నీతుజైన్ పాల్గొన్నారు.

శోక సంద్రంలో గుండంరాజుపల్లి



హరీష్, తేజ్ మృతదేహాల వద్ద రోదిస్తున్న కుటుంబసభ్యులు

చిన్నగూడూరు, ఏప్రిల్21 : మండలంలోని మాటేడు గ్రామ శివారులో శనివారం పెళ్లి బస్సు ఢీకొని తండ్రీకొడుకులు మృతి చెందిగా, ఆ కుటుంబంలో విషాదం నెలకొంది. ఈ ఘటనలో చిన్నగూడూరు మండలంలోని గుండంరాజుపల్లికి చెందిన తండ్రీకొడుకులు జక్కుల హరీష్, తేజ్ మృతి చెందిన విషయం విదితమే. వారి మృతితో గ్రామస్థులు ఆదివారం శోకసంద్రంలో మునిగిపోయారు. మహబూబాబాద్ ఏరియా ఆస్పత్రి నుంచి మృతదేహాలను ఊరికి తీసుకొచ్చారు. ఈ విషయం తెలిసిన కుటుంబసభ్యులు, బంధువులు, గ్రామస్థులు అంతావారి మృతదేహాలను చూసి విలపించారు. భర్త, కొడుకును కోల్పోవడంతో భార్య దిక్కుమొక్కులేనిదయిందని బంధువులు ఆవేదన చెందారు. తాతతో కలిసి రీల్స్ చేస్తుంటే ఆసక్తిగా చూసేవాళ్లమని గ్రామస్థులు తలుచుకుంటుంటే తాత గుండెలవిసేలా రోదించారు. మృతదేహాలపై పడి కుటుంబసభ్యులు రోదిస్తున్న తీరు ప్రతీ ఒక్కరిని కన్నీరు పెట్టించింది. ట్రాక్టర్ డ్రైవర్‌గా, వ్యవసాయం చేస్తూ జీవనం సాగించే ఆ కుటుంబం పెళ్లి బస్సు ఢీకొని చిన్నాభిన్నమైందని గ్రామస్థులు వాపోతున్నారు. తండ్రీ కొడుకుల దహన సంస్కారాలు బంధువులు, గ్రామస్థులు తీవ్ర విషాదము నడుమ పూర్తిచేశారు.

పలువురి పరామర్శ

మృతుల కుటుంబసభ్యులను మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ పరామర్శించి, మృతదేహాల వద్ద నివాళులర్పించారు. అయూబ్‌పాషా, డోర్నకల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కమలాకర్, మండల నాయకులు ఉన్నారు.

టేకులతండాలో గుడుంబా స్వాధీనం

డోర్నకల్, ఏప్రిల్21 : మండలం గుర్రాలకుంట శివారు టేకులతండాకు చెందిన బిక్షం అనే వ్యక్తి వద్ద నుంచి ఆరు లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకుని అతనిపై కేసు నమోదు చేసినట్లు డోర్నకల్ ఎస్సై తిరుపతి తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. బిక్షం కొంతకాలంగా గుడుంబా తయారు చేసి విక్రయిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం మేరకు దాడులు నిర్వహించగా అతని వద్ద ఆరులీటర్ల గుడుంబా పట్టుబడినట్లు చెప్పారు. దానిని స్వాధీనం చేసుకుని బిక్షంపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

అధ్వానంగా శానిటేషన్ నిర్వహణ



రిక్షాకాలనీలో బావిలో వేసిన చెత్త వ్యర్థాలను తగలపెడుతున్న మునిసిపల్ సిబ్బంది

తొర్రూరు, ఏప్రిల్ 21 : తొర్రూరు మునిసిపాలిటీ పరిధిలో డంపింగ్ యార్డుకు చెత్త తరలించకుండా పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న పాడుబడిన బావుల్లో చెత్త వేయడంతో చెత్త పేరుకుపోయి స్థానికులు ఇబ్బందులకు గురవుతున్నారు. మునిసిపల్ అధికారుల నిర్లక్ష్యంతో చెత్త ఎక్కడ పడితే అక్కడ వేయడంతో దుర్వాసనతో పట్టణ ప్రజలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత రెండునెలలుగా మునిసిపల్ సిబ్బంది చెత్తను డంపింగ్ యార్డుకు తరలించకుండా పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో వేయడంతో పట్టణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తొర్రూరు మునిసిపాలిటీకి సంబంధించి సంగడి బోడు ప్రాంతంలో డంపింగ్ యార్డు ఉంది. దానికి ప్రహరీ గోడ లేకపోవడం వల్ల సిబ్బంది వేసే చెత్త తగలబెట్టడంతో చుట్టుపక్కల తండా వాసులు శ్వాసకోస వ్యాధులతో ఇబ్బందులు పడ్డారు. దీంతో వారుచెత్త తరలింపును అడ్డుకోవడంతో మునిసిపల్ అధికారులు ప్రణాళికలు చేపట్టకుండా ఇష్టం వచ్చిన రీతిలో పట్టణంలోని పాడుబడిన బావుల్లో చెత్త వేస్తుండటంతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. పట్టణంలోని పోస్టుమెట్రిక్ బాలికల వసతి గృహం వెనక ఉన్న బావిలో, రిక్షా కాలనీలో ఉన్న బావిలో, మహబూబాబాద్ రోడ్‌లోని మరో బావిలో చెత్త వేస్తున్నారు. పట్టణంలో ప్రతిరోజూ సుమారు 30 టన్నుల చెత్త తరలుతుంది. దీనికి తోడు చెత్త వాహనాలు రిపేర్లు రావడంతో కాలనీల్లో కూడా చెత్తకుప్పలు దర్శనం ఇస్తున్నాయి. సైడ్ కాల్వలు లేకపోవడంతో కాలువలు నిండి పక్కనే ఉన్న ఖాళీ స్థలంలోకి నీరు చేరడంతో చుట్టుపక్కల ఇండ్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. బావులు నిండిపోయి వ్యర్థాలు ఉండటంతో వాటిని తగలబెట్టడం వల్ల మరింత ఇబ్బందులు పడవలసి వస్తుందని ప్రజలు వాపోతున్నారు. దీనిపై సంబంధిత మునిసిపల్ అధికారులకు తెలిపినా పట్టించుకోవడంలేదని ఉన్నతాధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

'కవిత నామినేషన్‌కు భారీగా తరలిరావాలి'



మాట్లాడుతున్న బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నున్న రమణ

డోర్నకల్, ఏప్రిల్ 21 : మహబూబాబాద్ పార్లమెంట్ స్థానం నుంచి బీఆర్ఎస్ అభ్యర్థి పోటీ చేస్తున్న మాలోతు కవిత ఈనెల 23న నామినేషన్ వేస్తున్నారని, ఇందుకు పార్టీ కార్యకర్తలు, నాయకులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని మండల బీఆర్ఎస్ అధ్యక్షులు నున్న రమణ పిలుపునిచ్చారు. గొల్లచర్లలో ఆదివారం పార్టీ కార్యకర్తలు, నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రమణ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను విస్మరించిందని ఆరోపించారు. రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్రంలో తిరిగి అధికారం చేపడుతుందన్నారు. డోర్నకల్ పీఏసీఎస్ చైర్మన్ బీక్షంరెడ్డి, మహబూబాబాద్ ఏఎంసీ మాజీ చైర్మన్ కత్తెరసాల విద్యాసాగర్, బాలునాయక్, సతీష్‌గౌడ్, సమ్మిరెడ్డి, రాయల వెంకటేశ్వర్‌రావు, ఉపేందర్, సురేష్‌కుమార్‌పాట్నీ, నున్న జగన్, వెంకన్న పాల్గొన్నారు.

గంగమ్మ అలయ పునర్నిర్మాణం జరిగేనా?



వరద తాకిడికి ధ్వంసమైన ఆలయం



నిచ్చెన సాయంతో ఆలయంలోకి వెళ్తున్న భక్తులు

చిన్నగూడూరు, ఏప్రిల్ 21 : కోరిన కోర్కెలు తీర్చే తల్లిగా ప్రజలకు ఎంతో అపార నమ్మకం ఉండడంతో జిల్లా నలుమూలల నుంచి భక్తులు చిన్నగూడూరు మండలంలోని గంగమ్మ అలయానికి తరలివచ్చి దర్శించుకొని మెక్కుబడులు తీర్చుకోవడం, శుభకార్యాలు, వార్షిక తిరనాళ్లు చేయడం ఆనవాయితీ. అటువంటి మహిమ గల గంగమ్మ అలయం గత సంవత్సర వర్షకాలంలో భారీ వరదలకు అలయం, రోడ్డు మార్గం, పక్కనే ఉన్న శివాలయం, నాగేశ్వరుడి అలయాలు కొట్టుకుపోయి కల తప్పి భక్తుల కోలాహలం లేక బోసిపోతోంది. గత ప్రభుత్వంలోనే అలయ పునఃనిర్మాణానికి రూ.15లక్షల నిధులు మంజూరు చేసి శంకుస్థాపన చేశారు. కాగా, ఇప్పటి వరకు పనులు మెదలుకాకపోవడం, మరో రెండు నెలల్లో వర్షకాలం వస్తుండటం, వర్షకాలంరాకముందే గుడి నిర్మాణం చేయకపోతే మళ్లీ వచ్చే వర్షాలకు గుడి మరింత ధ్వంసమవుతుందని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. త్వరితగతిన ఈ రెండు నెలల్లో పనులు ప్రారంభించి గంగమ్మ అలయానికి పూర్వ వైభవం తీసుకు రావాలని భక్తులు కోరుతున్నారు.

అలయ నిర్మాణానికి రూ.15 లక్షల మంజూరు

2023 సంవత్సరంలో భారీ వర్షాల వలన వచ్చిన వరద తాకిడికి గంగమ్మ అలయం అంతర్ భాగం, అలయ రోడ్డు మార్గం దెబ్బ తిన్నాయి. శివాలయం, నాగేశ్వరుడి అలయాలు పూర్తిగా కొట్టుకపోవడంతో చిన్నగూడూరు గ్రామస్థులు అప్పటి స్థానిక ఎమ్మెల్యే రెడ్యానాయక్ కలిసి గంగమ్మ అలయ పరిస్థితి వివరించగా, గత బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే రూ.15 లక్షల నిధుల మంజూరు చేయించి ఆయనే శంకుస్థాపన చేశారు. అనంతరం అసెంబ్లీ ఎన్నికలు జరిగి ప్రభుత్వం మారడం నూతన ప్రభుత్వం ఏర్పడి మూడు నెలలు దాటినప్పటికీ మంజూరైనా గుడినిర్మాణ పనులు మొదలు కాలేదు. నూతన ప్రభుత్వం గుడి నిర్మాణంపై దృష్టి సారించాలని భక్తులు కోరుతున్నారు.

మెక్కులు తీర్చుకోవడానికి భక్తుల ఇక్కట్లు

మండలంలోని ఆకేరులో ఎన్నో ఏళ్ల కిందట వెలిసిన గంగమ్మ అలయం భక్తులు కోరిన కోర్కెలు తీర్చే తల్లిగా జిల్లా నలుమూలల నుంచి వచ్చే భక్తుల నమ్మకం. అటువంటి ప్రసిద్ధిపొందిన అలయం గత సంవత్సరం వరద తాకిడి కొట్టుకపోవడంతో తమ మొక్కులు తీర్చుకోవడానికి వచ్చిన భక్తులు ఇబ్బందుల పడుతున్నారు. అలయ అంతర్ భాగం కొట్టుకపోవడంతో ఆలయంలోకి వెళ్లడానికి నిచ్చేన సాయంతో ఒక్కొక్కరుగా వెళ్లి గంగమ్మను దర్శించుకుంటున్నారు. కుటుంబ సమేతంగా మొక్కులు, పూజలు నిర్వహించలేక ఇబ్బందులు పడుతున్నారు.

అలయ నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలి

గంగమ్మ అలయం భక్తుల మెక్కులు తీర్చుకునే విధంగా సౌకర్యవంతంగా ఉండేలా త్వరితగతిన నిర్మాణ పనులు చేపట్టి పూర్తిచేయాలని అధికారులను, ప్రజాప్రతినిధులను భక్తులు కోరుతున్నారు.

సీఎం సభను విజయవంతం చేయాలి

తొర్రూరు, ఏప్రిల్ 21 : వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి కడియం కావ్య గెలుపు కోరుతూ ఈనెల 24న హన్మకొండ జిల్లా మడికొండలో నిర్వహించే సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ సభను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పట్టణ పార్టీ అధ్యక్షుడు సోమ రాజశేఖర్ అన్నారు. ఆదివారం డివిజన్ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బుధవారం మడికొండలో పార్లమెంట్ పరిధిలోని ఏడు నియోజకవర్గాల నుంచి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు అధిక సంఖ్యలో హాజరు కావాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రాంచంద్రయ్య, సురేందర్ రెడ్డి, దొంగరి శంకర్, బిజ్జాల అనిల్, సురేష్, మనోహర్, రాంబాబు, నవీన్, రమేష్, నర్సింహులు, పూలానాయక్, యశోద, మహేశ్వరి పాల్గొన్నారు.

ఘనంగా పెద్దమ్మతల్లికి వార్షికోత్సవం

కురవి, ఏప్రిల్ 21 : కురవి మండలం కొత్తూరు(జి) గ్రామంలో పెద్దమ్మతల్లికి మొదటి వార్షికోత్సవ పూజా కార్యక్రమం భక్తిశ్రద్ధల నడుమ ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలో మాజీ మంత్రి, ఎమ్మెల్సీ సత్యవతిరాథోడ్ ముఖ్య అతిథిగా పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. మహిళలతో కలిసి పెద్దమ్మ తల్లికిబోనాలు సమర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ఈ సంవత్సరం వర్షాలు బాగా కురిసి రైతులకు కాలం కలిసి రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు కట్ల కరుణాకర్, బోడ శ్రీను, తోకల వెంకన్న, పంజాల యాకయ్య, నజీర్, భద్రయ్య, ఎల్లయ్య, రాములు, సంపత్, వెంకటనారాయణ పాల్గొన్నారు.

స్నేహితుల కుటుంబాలకు సాయం

కేసముద్రం, ఏప్రిల్ 21 : కోరుకొండపల్లికి చెందిన కాసాని రాధిక ఇటీవలె అనారోగ్యం తో మృతిచెందగా ఆమె కుటుంబానికి కేసముద్రం విలేజి హైస్కూల్ 2007-08 టెన్త్ బ్యాచ్ స్నేహితులు దాసరి అశోక్, నాగెల్లి సుధీర్ సేకరించిన రూ.11,016ల ఆర్థిక సహాయాన్ని ఆదివారం అందించారు. ఇదే గ్రామంలో దాసరి రాధిక తండ్రి ఉప్పలయ్య ఇటీ వలె మృతి చెందగా ఆమెకు సదరు బ్యాచ్ స్నేహితులు రూ.11,016లను సహాయంగా అందించారు. ఆ బ్యాచ్‌కు చెందిన పలువురు స్నేహితులు కలిసి విరాళాలు సేకరించి ఆయా కుటుంబాలకు సహాయాన్ని అందించినట్లు అశోక్, సుధీర్ తెలిపారు. కష్టకాలంలో ఉన్న స్నేహితులకు క్లాస్‌మేట్‌లు ఏకమై సహాయం అందించడాన్ని పలువురు గ్రామస్తులు అభినందించారు.

వార్షికోత్సవాన్ని సక్సెస్ చేయండి




మాట్లాడుతున్న పూనెం ప్రభాకర్

గంగారం, ఏప్రిల్ 21 : సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథా 55వ వార్షికోత్సవాన్ని పురష్కరించుకుని గ్రామ గ్రామాన సభలు సమావేశాలు నిర్వహించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని డివిజన్ నాయకులు పూనెం ప్రబాకర్ పిలుపు నిచ్చారు. ఈ మేరకు గంగారంలో ఆదివారం జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. భారత విప్లవోద్యమాన్ని మలుపు తిప్పిన మహోపాధ్యాయుడు లెనిన్ జన్మదినాన్ని పురస్కరించుకుని 1969 ఏప్రిల్ 22న సీపీఐ ఎంఎల్ ఏర్పడిందన్నారు. నాటి నుంచి నేటి వరకు ఎన్నో ప్రజాపోరాటాలు, భూపోరాటాలు, నిరంకుశ పాలక వవర్గాలపై అలుపెరగని పోరాటాలు చేసి ఎన్నో విజయాలు సాదించిందన్నారు. సోమవారం నుంచి గ్రామగ్రామాన ఎర్ర జెండాలు కట్టి సభలు సమావేశాలు నిర్వహించాలని అన్నారు. కార్యక్రమంలో గొంది శ్రీను, పూనెం వెంకటయ్య కాయం సమ్మయ్య, బూర్క ప్రభాకర్ బచ్చల వీరయ్య తదితరలు పాలొన్నారు.

- తొర్రూరు : సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ 55వ ప్రజాపంథా ఆవిర్భావ దినోత్సవాలను విజయవంతం చేయాలని ఆ సంఘం తొర్రూరు డివిజన్ కార్యదర్శి ముంజంపల్లి వీరన్న పిలుపునిచ్చారు. ఆదివారం తొర్రూరు డివిజన్ కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ భారత విప్లవోద్యమాన్ని ప్రజాయుద్ధ పంథాలో అభివృద్ధి చేయడానికి మహోపాధ్యాయుడు లెనిన్ జయంతిని పురస్కరించుకుని నేటి నుంచి వారం రోజుల పాటు అన్ని గ్రామాల్లో జెండా ఆవిష్కరించి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలన్నారు. 75 సంవత్సరాల నుంచి దేశాన్ని పాలిస్తున్న పాలకవర్గ పార్టీలు ప్రజల అవసరాలను తీర్చడంలో పూర్తిగా విఫలమయ్యారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో నాయకులు నవీన్, పూల్‌సింగ్, వెంకటయ్య, యాకయ్య బిక్షం, అబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న వీరన్న



WANTED TEACHERS

★ SRY CONCEPT SCHOOL, Kareemabad. (Nursery to 7th) to Teach all Subjects. Well Experience and English Fluence. Cont : 6304051160

AJW-5674

WANTED

★ Wanted PRO's for Degree College Admissions (22 Years Experience College). Contact : 8121554649

AJW-14229

WANTED

★ హన్మకొండ, వరంగల్‌లో పనిచేయుటకు టెలికాలర్స్, రిసెప్షనిస్ట్, సిస్టమ్ ఆపరేటర్స్ అర్జెంటుగా కావలెను. వెంటనే సంప్రదించండి సెల్ : 9000463426

AJW-168028

WANTED

★ Wanted Computer Operator Quali : Computer Diploma, Computer and aphication, Copa I.T.I. & Electrician Instructor Quali : Diploma & DEEE, I.T.I, C.T.I Apprentice Pass, I.T.I Apprentice. Cont : Vignan Pvt. I.T.I. Cell : 9963131316

AJW-168026

కావలెను

★ వరంగల్ లోని హేమ హ్యుండాయ్ నందు పనిచేయుటకు ఇన్సూరెన్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. కనీసం 2 సం॥ల అనుభవం కలిగి ఉండాలి. ఆకర్షణీయమైన జీతం మరియు ఇన్సెంటివ్స్ పొందవచ్చు. ఆసక్తిగలవారు ఏప్రిల్ 22, 23 తేదీల్లో (11-00 am to 2-00 pm) ఇంటర్వ్యూకు హాజరవ్వండి. పూర్తి వివరాలకోసం సంప్రదించండి సెల్ : 8008204442, 9154921943

AJW-14230

EDUCATION

★ ఓపెన్ 10th, ఇంటర్, డిగ్రీ, డిప్లొమా, పి.జి 90 రోజుల్లో 100% పాస్ గ్యారంటీ ఫైనల్‌తో అడ్మిషన్స్ కలవు. ఫైయిలై ఉంటే రీకౌంటింగ్ ద్వారా పాస్ సౌకర్యం సంప్ర: 8019383310

AJH-002194

వ్యవసాయ భూమి అమ్మబడును

★ ముల్కలగూడెం గ్రామం ఐలోని మండలంలో 4.20 గుంటల వ్యవసాయ భూమి HNK బస్టాండ్ నుండి 20 కి.మీ. దూరం ఒక బావి, 2 బోర్లు గల భూమి అమ్మబడును. 1 ఎకరం 60 లక్షలు. సంప్ర: 8125663251

AJW-168025

PLOT FOR SALE

★ హసన్‌పర్తి సర్వే నెంబర్ 319లో గల 1 ఎకరం 26 గుంటల భూమి హసన్‌పర్తి - హుజూరాబాద్ హైవే రోడ్డుకి ఆనుకొని ఉన్నది, సీతంపేట్ క్రాస్ రోడ్ వద్ద గల భూమి అమ్మబడును. సంప్ర: 9849848668

AJW-168061

VEHICLE FOR SALE

★ 132000 KM తిరిగిన బొలెరో 2018 BS IV గూడ్స్ - 1.5 టన్ పికప్ మంచి కండీషన్‌లో ఉన్నది అమ్మకానికి కలదు. సంప్ర: 9032111600

AJW-159770

TATA ACE FOR SALE

★ మోడల్ - 05/2011, మంచి కండీషన్‌లో ఉన్న TATA ACE వ్యాన్ నెం. AP 29 V6049 గలది అమ్మబడును. సంప్ర: 9849848668

AJW-168061

సిద్ధి వినాయక వాటర్ ప్రూఫింగ్

★ మీ ఇల్లు కారుతుందా ! స్లాబ్ లీకేజీ, గోడ చెమ్మలు, గోడ క్రాకులు, స్లాబ్ పెచ్చులు ఊడిపోతున్న బాత్ రూమ్ లీకేజీలు బ్రాండెడ్ కెమికల్స్‌తో టెక్నికల్‌గా 10 సం॥ల గ్యారంటీతో వాటర్ ప్రూఫింగ్ చేయబడును. సంప్ర.7989775119

AJH-002359

సాయిదుర్గా వాటర్ ప్రూఫింగ్

★ వర్షాకాలంలో మీ బిల్డింగ్‌లోని ఎటువంటి లీకేజీ సమస్యలు అయినా అనుభవం గల వర్కర్స్‌తో కెమికల్ టెక్నాలజీ ద్వారా 100% గ్యారెంటీతో అరికట్టబడును ఫోన్: 87122 29685

AJH-55

ప్రకటనల కొరకు సంప్రదించండి

హన్మకొండ
9985400013
8978510273
వరంగల్
9985406150
9985408173
జనగామ
9866431354
మహబూబాబాద్
9985418040
తొర్రూర్
9985418040
నర్సంపేట
9985418040
భూపాలపల్లి
9985401232
పరకాల
9985401232

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడీవీటీ